విశాలాంధ్ర

కృష్ణా, ఎన్టీఆర్ గుంటూరు, పల్నాడు

శనివారం 09 ఆగస్టు 2025 8 పేజీలు

వామపక్షాల ఐక్యత ఎంతో అవసరం..

- ముప్పాళ్ల నాగేశ్వరరావు
- మోదీ, ట్రంప్ దేశ ప్రజలకు శని గ్రహాలుగా మారారని విమర్శ
- రాష్ట్ర సీపీఐ మహాసభలనూ విజయవంతం చేయాలని పిలుపు

విశాలాంధ్ర - వినుకొండ : లౌకిక వ్యవస్థను కాపాడేందుకు వామపక్షాల ఐక్యత ఎంతో అవసరమని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ దేశవ్యాప్తంగా 100 ఏళ్ల శత జయంతి ఉత్సవాలు జరుపుకుంటున్న నేపథ్యంలో పౌరుషాలకు మారుపేరైన పల్నాడు జిల్లా సీపీఐ రెండవ మహాసభలు వినుకొండలో నిర్వహించుకోవడం అభినందనీయమని ఆయన అన్నారు. రెండవ రోజు ప్రతినిధుల మహాసభ సందర్భంగా ముందుగా విలేకరుల సమావేశంలో ముప్పాళ్ల మాట్లాడారు. 28వ సీపీఐ రాష్ట్ర మహాసభలు ఒంగోలులో ఈనెల 23వ తేదీ నుండి ప్రారంభమవుతాయని, ఇదే హుషారు, ఇదే చైతన్యంతో ఒంగోలు రాష్ట్ర మహాసభలకు పల్నాడు జిల్లా నుంచి పెద్ద ఎత్తున తరలి రావాలని పిలుపునిచ్చారు. భారత కమ్యూనిస్టు పార్టీకి ఎంతో ఉద్యమ చరిత్ర ఉందని, పెట్టుబడిదారీ వ్యవస్థపై నిరంతరం పోరాటం సాగిస్తూనే ఉన్నదన్నారు. 140 కోట్ల దేశ ప్రజల సంపదను ప్రధాన మోదీ ఆయన అనుచరులకు దోచి పెడుతున్నారన్నారు. ఇది అన్ని వర్గాల ప్రజలను మోసం చేయడమే అన్నారు. అభ్యుదయ వాదులంతా అంబేద్కర్ రాజ్యాంగాన్ని గౌరవిస్తుంటే, మోదీ ప్రభుత్వం అపహాస్యం చేస్తుందన్నారు. దేశ ప్రజలకు మోదీ, ట్రంప్ శని గ్రహాలుగా మారారన్నారు. లక్షల కోట్లు పెద్దలకు గుమ్మరిస్తూ పేదలకు బిక్షం పెడుతున్నారన్నారు.

ఆనాడు స్మార్ట్ మీటర్లపై వ్యతిరేకించిన చంద్రబాబు, నేడు నోరు మెదపడం లేదని, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకంగా సీపీఐ ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తుందన్నారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జల్లి విల్సన్, గుంటూరు జిల్లా కార్యదర్శి, కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్ కుమార్, పల్నాడు జిల్లా కార్యదర్శి ఏ మారుతి వరప్రసాద్ పాల్గొన్నారు.

వైద్యమిత్రాల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణకు వినతి

విశాలాంధ్ర-వినుకొండ: డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో పనిచేస్తున్న వైద్యమిత్రాల సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణను కలిసి ఆంధ్రప్రదేశ్ వైద్య మిత్ర దళిత గిరిజన కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు మాచర్ల బుజ్జి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో పనిచేస్తున్న రెండు వేల మంది వైద్య మిత్రాల సమస్యలను వివరించారు. మా విద్యార్హతకు తగ్గ వేతనం ఇవ్వటం లేదని 10వ తరగతి చదివే ఉద్యోగుల వేతనం ఇస్తున్నారని వాపోయారు. రామకృష్ణ స్పందిస్తూ ముఖ్యమంత్రి దృష్టికి మీ సమస్యలను తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ ఉద్యోగులకు జీతాలు పెంచిన విధంగా రాష్ట్రంలో పనిచేస్తున్న వైద్యమిత్రాలకు కూడా పెంచాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ యూనియన్ పల్నాడు జిల్లా కార్యదర్శి సింగల్ శెట్టి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రేపు సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశం

విశాలాంధ్ర-విజయవాడ: సీపీఐ ఎన్టీఆర్ జిల్లా ద్వితీయ మహాసభలు ఉత్సహాభరితంగా ముగిసిన అనంతరం తొలి కార్యవర్గ సమావేశం విజయవాడలోని దాసరిభవన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలియజేశారు. ఈ నెల 10వ తేదీ ఆదివారం ఉదయం 10.30గంటలకు ఈ సమావేశం ప్రారంభమవుతుందన్నారు. ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ ఈ సమావేశంలో పాల్గొని ఈ నెల ఒంగోలులో జరుగుతున్న రాష్ట్ర మహాసభల విజయవంతానికి పలు సూచనలు , జిల్లాలో పార్టీ పూర్వవైభవం, ప్రస్తుత రాజకీయ పరిణామాలు తదితర అంశాలపై ప్రసంగించనున్నారని తెలిపారు. ఎంతో ప్రాధన్యత సంతరించుకునే ఈ సమావేశానికి నాయకులు సమయానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

రైతు, కార్మిక సంఘాల నేతలు పిలుపు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : క్విట్ కార్పొరేట్ పేరుతో ఈ నెల 13న జరగనున్న నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని రైతు సంఘాలు, కార్మిక సంఘాలు నేతలు పిలుపునిచ్చారు. స్థానిక బ్రాడీపేటలోని పీఎల్ రావు భవన్‌లో అఖిలపక్ష రైతు, కార్మిక సంఘాల సమావేశం పాటిబండ్ల కోటేశ్వరరావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, వ్యవసాయ విశ్రాంత శాస్త్ర వేత్త వేణుగోపాల రావు, ఏఐకేఎంఎస్ నాయకులు మన్నవ హరిప్రసాద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆకిటి అరుణ్ కుమార్, మేడా హనుమంతరావు, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, కౌలు రైతు సంఘం నాయకులు పాశం రామారావు, బి.రామకృష్ణ, కె.జగన్నాథం, కె.విఠల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆనాడు భారతదేశానికి బ్రిటిష్ వారిని తరిమికొట్టుటకు క్విట్ ఇండియా ఉద్యమం చేపట్టడం జరిగిందన్నారు. ఈనాడు వ్యవసాయ రంగాన్ని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పటాన్ని వ్యతిరేకిస్తూ క్విట్ కార్పొరేట్ క్విట్ మోదీ అనే నినాదంతో ఈ నెల 13వ తేదీన ఉదయం 10 గంటలకు గుంటూరులోని లాడ్జిసెంటర్‌లో నిరసన కార్యక్రమం జరుగునున్నదని తెలిపారు. మూడోసారి అధికారం చేపట్టిన బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన మూడు వ్యవసాయ చట్టాల కన్నా ప్రమాదకరమైన విధానాలు ప్రకటించిందని, వ్యవసాయ మార్కెట్లను, చట్టాన్ని విదేశీ, స్వదేశీ కంపెనీల ఎగుమతి, దిగుమతి వ్యాపారాల ప్రయోజనాలకు అనుకూలంగా, అనుగుణంగా మార్పులు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విధానం ప్రకారం పంటలకు మద్దతు ధరల విధానం ఉండదని, ప్రభుత్వ ఏజెన్సీలు కొనుగోలు చేయవని, రైతు నేరుగా గానీ, ఎఫ్‌బీఓ గ్రూపులుగా అగ్రిమెంట్ చేసుకుని కంపెనీ రూల్స్ ప్రకారం పంటలు పండించి ఇవ్వాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏడాది బడ్జెట్‌లో ధరల స్థిరీకరణ నిధి

మిగతా 2 లో

థియరీ పరీక్షతో వ్యాయామ ఉపాధ్యాయులకు అన్యాయం

లంకా గోవిందరాజులు

విశాలాంధ్ర-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న డీఎస్సీలో థియరీ పరీక్ష వ్రాయడం వలన వ్యాయమ ఉపాధ్యాయులకు అన్యాయం జరుగుతోందని అఖిల భారత యువజన సమాఖ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు లంకా గోవిందరాజులు అన్నారు. ఏఐవైఎఫ్, ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య పోరాట సమితి సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని ధర్నాచౌక్ వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా గోవిందరాజులు మాట్లాడుతూ రాష్ట్రంలో మెగా డీఎస్సీ నిర్వహించినందుకు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఎస్ఏపీఈ, పీఈటీ పోస్టుల విషయంలో 100 మార్కులకు థియరీ ఎగ్జామ్ నిర్వహించడంతో ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ చేసిన అభ్యర్థులకు అన్యాయం జరుగుతోందన్నారు. ఫిజికల్ ఎడ్యుకేషన్ అంటేనే స్పోర్ట్స్ గేమ్స్ ఫీల్డ్, విద్యార్థులకు

మిగతా 2లో

మొదటి పేజీ తరువాయి

నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

ఎత్తివేసిందని, ఎరువులు పరికరాలపై సబ్సిడీ కోత విధించిందన్నారు. పది సంవత్సరాలు దాటిన ట్రాక్టర్లపై నిషేధం విధించిందని, ఎఫ్‌సీఐ తదితర గూడెలన్నీ అదానీకి అప్పగించిందని, ప్రభుత్వ ఏజెన్సీలు కొనడం లేదన్నారు. ఈ ఏడాది మనం ఎగుమతి చేయగలిగిన మిరపకాయలు, మామిడి పండ్లు, పొగాకు, పప్పు ధాన్యాలు, శనగలు పంటలు ధరలన్నీ పడిపోయాయన్నారు. వ్యాపారులందరూ ఏకమై ధరలు తగ్గించారని చెప్పారు. తాజాగా రొయ్యలు ధరలు సైతం పడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మన దేశ అవసరాలకు సరిపడ పండుతున్న వరి, గోధుమ, మొక్కజొన్న పంటలు దిగుమతి చేసుకోవాల్సి వస్తుందన్నారు. మిగులు ఉత్పత్తి కలిగి ఉన్న పాడి, పాల ఉత్పత్తులు, కోళ్లు, కోడిమాంసంతో దిగుమతులు చేసుకోవాల్సి వస్తుందని చెప్పారు. మన రైతాంగం దివాలా తీయడం తప్ప మరో మార్గం లేదన్నారు. కావున ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ విరమించుకోవాలని డిమాండ్ చేశారు. రైతాంగానికి నష్టకరమైన మార్కెట్ చట్టం రద్దు చేయించాలని, దీనికి సకల రైతాంగాన్ని కదిలించాలని, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, కార్మికులు, విద్యార్థి, యువజన, మహిళా సంఘాల కలుపుకొని పోరాడాలని పిలుపునిచ్చారు. డాక్టర్ స్వామినాథన్ కమిటీ రిపోర్ట్ ప్రకారం పంటల మద్దతు ధర చట్టం చేయాలి, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, రైతులు, కౌలు రైతులు, వ్యవసాయ కార్మికుల రుణాలు రద్దు చేయాలి, పది సంవత్సరాలు దాటిన ట్రాక్టర్లపై నిషేధం తొలగించాలి, కార్పొరేట్ కంపెనీలకు పంటలు పండే రైతుల భూములు ఇవ్వరాదు, వెనుకబడిన ప్రాంతాల ప్రాధాన్యత ప్రకారం సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి పూర్తి చేయాలి, అటవీ హక్కుల చట్టం అమలు చేయాలి, గిరిజన హక్కును కాపాడాలి, స్మార్ట్ ప్రీ పెయిడ్ మీటర్లు ఉపసంహరించుకోవాలి, నెల్లూరు, ప్రకాశం జిల్లాలోని ఇసుప గనులను విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేటాయించాలని తదితర డిమాండ్స్ సాధన కోసం దేశవ్యాప్తంగా జరుగుతున్న నిరసన ర్యాలీ కార్యక్రమాలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

వ్యాయామ ఉపాధ్యాయులకు అన్యాయం

కల్చరల్ కార్యక్రమాలు, క్రమశిక్షణ నేర్పించే వ్యాయామ ఉపాధ్యాయులు ఉండాలని కోరారు. 100మార్కుల థియరీ పరీక్ష నిర్వహించడం వలన ఫిజికల్ ఎడ్యుకేషన్ ట్రైనింగ్ చేయకుండా, కళాశాలకు వెళ్లకుండా సర్టిఫికెట్స్ తెచ్చుకుని డైరెక్టుగా పరీక్ష రాసినవారు ఈ డీఎస్సీలో చాలామంది ఉన్నారని తెలిపారు. ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్ష నిర్వహించడం వలన వ్యాయామ విద్య పైన , క్రీడల పట్ల అవగాహన ఉన్నటువంటి వ్యాయామ ఉపాధ్యాయులకు న్యాయం జరుగుతుందన్నారు. డీఎస్సీ సర్టిఫికెట్ పరిశీలనలో స్పెషల్ కమిటీని ఏర్పాటు చేసి ఫేక్ సర్టిఫికెట్స్ ని మరియు ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ రెగ్యులర్ ట్రైనింగ్ కోర్స్ ను కాలేజీకి వెళ్లకుండా సర్టిఫికెట్ తీసుకున్న వారిపై తగు చర్యలు తీసుకుని డీఎస్సీ నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. ఫైనల్ కీలో అవుట్ ఆఫ్ సిలబస్ మరియు రాంగ్ అన్ సర్స్ బిట్స్ అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని మార్కులు కలుపుతూ ఫలితాలు ఇవ్వాలని కోరారు. ఎస్ఏపీఈ ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికెట్ వెరిఫికేషన్‌కు 1:3 రేషియోలో పిలవాలని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. ఈ ధర్నాలో నాయకులు నరసింహులు. మధుసూదన్, అనీలు. రమణయ్య, చెల్లయ్య.. అర్జున్ సుధాకర్‌లతో పాటు వివిధ జిల్లాల వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న భారత అంతరిక్ష ప్రయోగాల విజయపరంపర

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : భారత అంతరిక్ష పితామహుడు డాక్టర్ విక్రమ్ అంబాలాల్ సారాభాయి 106వ జయంతి వారోత్సవాల్లో భాగంగా 'డెవలపింగ్ లాంచింగ్ సెంటర్ ఫర్ రాకెట్' అనే అంశంపై చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వెబ్‌నార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇస్రో శాస్త్రవేత్త వినోద్ శ్రీవాస్తవ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ దేశభక్తి గల సారాభాయి భారతదేశ భవిష్యత్తును ముందే గమనించి కేరళ రాష్ట్రంలో గల తిరువనంతపురంలోని తుంబాలో ఇన్‌కాస్పార్ ఏర్పాటు చేశారని, దాని నుంచి ఇస్రో ఆవిర్భవించిందని చెప్పారు. దేశ ప్రజలంతా గర్వంగా మనదేశం అభివృద్ధి చెందిన దేశం అని చెప్పుకునేలా చేసిన ఘనత భారత అంతరిక్ష పరిశోధనలదేనని అన్నారు. 1963 నవంబర్ 21న సౌండింగ్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారని, ఈ రాకెట్‌ను లాంచింగ్ సెంటర్‌కు ఒక సైకిల్‌పై తీసుకువెళ్లారని తెలిపారు. 1967లో ఇందిరాగాంధీ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు విక్రమ్ సారాభాయి ఆధ్వర్యంలో రోహిణి రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించారని, 1971లో రష్యా సహాయంతో రాకెట్ లాంచింగ్ తుంబాలో ప్రారంభించారని చెప్పారు. భారత అంతరిక్ష రంగంలో నాటి రోహిణి నుంచి నేటి నిసార్ వరకు అంతరిక్ష ప్రయోగాల విజయపరంపర కొనసాగుతూనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమం చిల్డ్రన్ స్పేస్ క్లబ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షులు జి.శాంతమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించగా రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల్లోని విద్యార్థులు, తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక విద్యార్థులు పాల్గొన్నారు.

వినుకొండలో సీపీఐ పల్నాడు జిల్లా మహాసభల రెండో రోజు కార్యక్రమ దృశ్యమాలిక

పుస్తకాలను నిషేధించటమంటే
చరిత్రను పాతిపెట్టడమే: పెనుగొండ

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ప్రముఖ రచయితలు జమ్ముకాశ్మీర్‌పై రాసిన 25 పుస్తకాలను కాశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ నిషేధించడాన్ని అభ్యుదయ రచయితల సంఘం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ ఒక ప్రకటనలో ఖండించారు. అరుంధతీరాయ్, సూరానీ, సుమంత్రబోస్ మొదలగు భారతీయ రచయితలు రాసిన పుస్తకాలను నిషేధించటమంటే ఒక చరిత్రను పాతిపెట్టే ప్రయత్నం చేయటమేనని అన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన భావప్రకటనా స్వేచ్ఛపై కాశ్మీర్ ప్రభుత్వం దాడి చేసిందని, బీజేపీ పాలనలో భవిష్యత్తులో ఇటువంటి నిషేధాలు మరింతగా పెరిగే అవకాశముందని, రచయితలను నిర్బంధించే ప్రమాదం కూడా ఉందని పెనుగొండ పేర్కొన్నారు. ఈ నిషేధంపై సాహిత్య, సాంస్కృతిక సంస్థలు, వామపక్షాలు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. నిషేధాన్ని తక్షణమే ఎత్తివేయాలని అరసం డిమాండ్ చేస్తుందని అన్నారు.

కేఎల్‌యూలో సివిల్స్‌పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తాడేపల్లి : దేశంలో అత్యున్నత స్థాయి ఉద్యోగమైన ఐఏఎస్, ఐపీఎస్ వంటి సర్వీసులను సాధించాలంటే పట్టుదల, అంకితభావం అనే రెండు ప్రధాన లక్షణాలను విద్యార్థులు ముందుగా అలవరుచుకోవాలని రాష్ట్ర ఇన్‌కంటాక్స్ అసిస్టెంట్ కమిషనర్ దోనేపూడి విజయకుమార్ అన్నారు. కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, బీఏ(ఐఏఎస్) ఆధ్వర్యంలో సివిల్స్ సులభంగా సాధించడం ఎలా అన్న అంశంపై జరిగిన అవగాహనా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రతిరోజు ఆంగ్ల దినపత్రిక పోటీ పరీక్షల మేగజైన్స్ చదవడం ఒక ఎత్తైతే, చదివిన దాంట్లో ప్రధాన విషయాన్ని క్లుప్తంగా రాసుకో వడం అత్యంత ప్రధానమన్నారు. సభకు అధ్యక్షత వహించిన కేఎల్ యూనివర్సిటీ బీఏ(ఐఏఎస్) విభాగ అధిపతి డాక్టర్ బి.శివనాగయ్య మాట్లాడుతూ సివిల్స్ బోధనను అనుభవం కలిగిన ప్రొఫెసర్లు, సివిల్ సర్వీసెస్ ట్రైనర్లతో ఒక క్రమబద్ధమైన ప్రణాళికతో కోర్సును రూపొందించామన్నారు. ఇంటర్మీడియేట్‌లో ప్రతిభ కనబరిచిన వారికి బీఏ(ఐఏఎస్.) అడ్మిషన్‌లో మెరిట్ స్కాలర్‌షిప్ అందజేడం జరుగుతుందని చెప్పారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే వేల గ్రంథాలతో ఉన్న యూనివర్సిటీ గ్రంథాలయం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని అన్నారు. బీఏ విభాగ ఉప అధిపతి డాక్టర్ అనిల్ కుమార్, సహాయాచార్యులు డాక్టర్ ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

నాయీ బ్రాహ్మణుల సంక్షేమం
చంద్రబాబుతోనే సాధ్యం

విశాలాంధ్ర-మాచర్ల : నాయీ బ్రాహ్మణుల సంక్షేమం సీఎం చంద్రబాబుతోనే సాధ్యమని ఆ పార్టీ సీనియర్ నాయకులు దుర్భాగుల ప్రసాదరావు అన్నారు. ప్రసాదరావు మాట్లాడుతూ గడిచిన ఎన్నికల్లో నాయీ బ్రాహ్మణుల కష్టాలను గుర్తించిన సీఎం చంద్రబాబు ఉచిత విద్యుత్‌ను 200 యూనిట్ల వరకూ అందిస్తానని హామీ ఇచ్చారని, ఇచ్చిన హామీ మేరకు నాయీ బ్రాహ్మణులందరికీ ఉచిత విద్యుత్‌ను 150 నుంచి 200 యూనిట్లకు పెంచుతూ మంత్రివర్గ సమావేశంలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చిత్రపటాలకు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించినట్లు తెలిపారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా కేటగిరీ-2 సర్వీస్ కింద 40,808 సెలూన్ షాపుల నిర్వాహకులకు లబ్ధి చేకూరనుందన్నారు. మాచర్ల హనుమంతరావు, కొర్రపాటి సుబ్బారావు, నందికొండ నారాయణ, మాచర్ల రాముడు, కూరపాటి శ్రీనివాస రావు, గుంటుపల్లి నరసింహా రావు, కె.సాయి, పి.చరణ్, యు.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బ్యాంకుల భద్రత రక్షణ అంశాలపై బ్యాంకర్లతో సమావేశం

విశాలాంధ్ర-నరసరావుపేట : జిల్లాలోని బ్యాంకులు, ఆర్థిక సంస్థల భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడం, నేరాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు బ్యాంక్ మేనేజర్లు, సెక్యూరిటీ అధికారులతో శుక్రవారం స్థానిక ఎస్పీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా సీసీ టీవీ కెమెరాల వినియోగం, సెక్యూరిటీ గార్డ్స్ పనితీరు, అలారం సిస్టమ్స్ డబల్ లాక్ విధానం వంటి సాంకేతిక భద్రత చర్యలు, అత్యవసర పరిస్థితులలో తీసుకోవలసిన చర్యలపై వివరంగా చర్చించి పలు సూచనలు చేశారు. బ్యాంకు ప్రాంగణంలో రాత్రి పూట లైటింగ్ సౌకర్యం, సెక్యూరిటీ గార్డుల పహరా విధులు, నగదు రవాణా సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీసు కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని, ప్రజల భద్రత కోసం బ్యాంకు-పోలీసుల మధ్య సమన్వయం నిరంతరం కొనసాగాలని ఎస్పీ అన్నారు. జిల్లాలో పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు తీసుకోవలసిన చర్యలపై చర్చించారు. ఆన్‌లైన్ మోసాలు, ఫిషింగ్ కాల్స్, కృత్రిమ వెబ్‌సైట్ల ద్వారా జరుగుతున్న మోసాలపై ప్రజల్లో అవగాహన కల్పించడం అత్యవసరమని చెప్పారు. బ్యాంకు ఖాతాదారుల డేటా భద్రత, ఓటీపీ/పాస్‌వర్డ్ రహస్యత, అనుమానాస్పద లావాదేవీలను వెంటనే గుర్తించి పోలీసులకు సమాచారం అందించడంపై చర్చించారు. సైబర్ నేరాలకు సంబంధించి ప్రత్యేక హెల్ప్‌లైన్ నంబర్ 1930 గురించి, సోషల్ మీడియా అవగాహన ప్రచారాలపై కూడా నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశంలో బ్యాంకు ప్రతినిధులు తమ సమస్యలు, భద్రతా అవసరాలను వివరించగా, పోలీసు అధికారులు చట్టపరంగా వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అడ్మిన్ ఎస్పీ జేవీ సంతోష్, యూనియన్ బ్యాంక్ ఎల్‌డీఎం కె.రాంప్రసాద్, వివిధ బ్యాంకుల మేనేజర్లు, సెక్యూరిటీ అధికారులు, ఎస్‌బీ-2 సీఐ పి.శరత్ బాబు, జిల్లా సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **SOWMYA BOMMU, D/o UMA MAHESWARA REDDY BOMMU,** hereby declare that I shall henceforth be known as **KONDA SOWMYA REDDY, W/o KONDA CHANDRA SEKHARA REDDY,** due to marriage. Published by authority, The Andhra Pradesh Gazette No: 398, Issue No: 132. AMARAVATI, MANGALAGIRI, 07-08-2025.

Sd/- SOWMYA BOMMU.

ఒరిజినల్ పాస్‌పోర్టు పోయినది

ఎన్.టి.ఆర్. జిల్లా, రామకృష్ణాపురం, డోర్.నెం. 42-4-120, ఆర్‌ఆర్‌డబ్ల్యుఏ-300, ఎన్.సీతాదేవి రోడ్డు, విజయవాడ-3 వాస్తవ్యులైన **ఉప్పులూరి గోపాలకృష్ణశర్మ, తండ్రి శ్రీరామ శర్మ,** వయస్సు 57 సం॥లు కలిగిన ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. **AB764948** ది తేది : **05-08-2025** నాడు గొల్లపాలెం గట్టు నుండి రామకృష్ణాపురంకు జిరాక్స్ తీయించుటకు బైక్‌పై వెళ్ళుండగా ఎర్రకట్ట సెంటర్ సమీపంలో బైక్‌పై పెట్టిన బ్యాగు పోవడం గమనించాను. చుట్టుప్రక్కల ఎంత వెతికినా దొరలేదు. ఎవరికైనా దొరికినచో పై అడ్రస్సుకు గానీ, లేదా సెల్‌కు **8985123235**కు తెలుపగలరు.

వినుకొండకు వెళ్లిన సీపీఐ శ్రేణులు

విశాలాంధ్ర-దాచేపల్లి : సీపీఐ పల్నాడు జిల్లా మహాసభలు వినుకొండలో జరుగుతున్న విషయం విదితమే. దీనిలో భాగంగానే పోరాటాల పోరుగడ్డ దాచేపల్లి ప్రాంతం నుంచి అన్ని శాఖలకు చెందిన పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కార్మికులు, కర్షకులు, మహిళలు, వ్యవసాయ కూలీలు వందలాది మంది తరలివెళ్లారు.

ధనలక్ష్మీ అలంకరణలో అమ్మవారు

విశాలాంధ్ర- దాచేపల్లి : శ్రావణ మాసం లో భాగంగా శుక్రవారం అమ్మ వారి ఆల యాలు భక్తులు, మహిళలతో కిటకిటలాడాయి. దీనిలో భాగంగానే కొట్ల బజారులో ఉన్న శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమవారిని డబ్బులతో అలంకరించారు. ధనలక్ష్మి అలంకరణలో ఉన్న అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీలక్ష్మి తిరుపతమ్మ పాత ఆలయంలో అమ్మవారిని లక్ష గాజులతో అలంకరించారు. శ్రీవీర్ల అంకమ్మతల్లి ఆలయానికి టీడీపీ సీనియర్ నాయకుడు తోట వెంకటేశ్వర్లు రూ.1.75 లక్షలతో గాజులతో పాటు రూపులు అందజేశారు. వీటితో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. గాయత్రీమాత ఆలయంలో పూజలు చేశారు.

ఈ-పంట నమోదు తప్పనిసరి

విశాలాంధ్ర-దుర్గి : మండలంలోని అన్ని గ్రామాల రైతు సోదరులందరూ కూడా తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి వై.అమీర్ రెడ్డి కోరారు. రైతు సేవ కేంద్రంలో సంప్రదించి పంట నమోదును చేయించుకోవాల్సిందిగా తెలిపారు. మీ పంటల ఉత్పత్తులను అమ్ముకొనుటకు పంట నమోదు తప్పనిసరి, పంటల బీమా పథకాన్ని ఆగస్టు 14వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని, రైతు సోదరులు అందరూ కూడా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాని తెలియజేశారు. ఇన్సూరెన్స్ నమోదు చేయుటకు కామన్ సర్వీస్ సెంటర్ లేదా పోస్టాఫీస్ లేదా బ్యాంకు, ప్రజాసేవ కేంద్రంను సంప్రదించాలని అన్నారు. అన్నదాత సుఖీభవ డబ్బులు పడినవారు గ్రీవెన్స్ ఓపెన్ చేశారని, రైతు సేవ కేంద్రాన్ని సంప్రదించి మీ గ్రీవెన్స్‌ను నమోదు చేసుకోవాలని చెప్పారు.

యోగ సాధనలో చిన్నారులు

విశాలాంధ్ర-దాచేపల్లి : నగర పంచాయతీ పరిధిలోని నారాయణపురం యోగ విజ్ఞాన కేంద్రంలో శుక్రవారం పెద్దలతో పాటు విద్యార్థులు కూడా యోగ సాధన చేశారు. పదో తరగతిలోపు విద్యార్థులు సహ పలువురు చిన్నారులు యోగా నేర్చుకోవడం సంతోషదాయకమని గురువులు ఆనందం వ్యక్తం చేశారు. యోగ చేసే పద్ధతులు, దాని వలన ఆరోగ్యపరంగా ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమాలను బొడ్డు నాగేశ్వరరావు, యర్రంశెట్టి గోపీనాథ్ పర్యవేక్షించారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-రొంపిచర్ల : మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ శాఖ ఏఈ కె.రాంబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తారన్నారు.

సీపీఐ జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

విశాలాంధ్ర-తెనాలి : గుంటూరు జిల్లా సీపీఐ మహా సభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ తెనాలి నియోజక వర్గ కార్యదర్శి చెరుకుమల్లి సింగారావు, సహాయ కార్యదర్శి తుంగా బాలస్వామి పిలుపునిచ్చారు. తెనాలి గాంధీనగర్ సీపీఐ కార్యాలయ సమావేశ హాలులో శుక్రవారం జరిగిన సమావేశంలో సీపీఐ 26వ మహాసభల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. సింగారావు మాట్లాడుతూ జిల్లా మహా సభలు ఈ నెల 17వ తేదీన గుంటూరు కొత్తపేట మల్లయలింగం భవన్ సిపిఐ కార్యాలయం వద్దగల విజయ టాకీస్ స్థలంలో బహిరంగసభ జరుగుతుందని, మధ్యాహ్నం 3 గంటలకు గుంటూరు బ్రహ్మానంద స్టేడియం నుంచి గొప్ప ప్రదర్శన వుంటుందన్నారు. ఆ సభకు జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్ అధ్యక్షత వహిస్తారన్నారు. సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి తుంగా బాలస్వామి, పట్టణ కార్యదర్శి మద్దినేని కిరణ్ బాబు మాట్లాడుతూ బహిరంగ సభలో రాష్ట్ర సీపీఐ కార్య దర్శి, మాజీ ఎంఎల్‌ఏ కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, వెలు గూరి రాధాకృష్ణమూర్తి, జిల్లా నాయకులు మాల్యాద్రి, చిన్న తిరుపతయ్య, చెరుకుమల్లి సింగారావు, బిందెల నాసర్‌జీ, మేడా హనుమంత రావు, ఆకిటి అరుణకుమార్, వుప్పాల సత్యనారాయణ, ముప్పాళ్ళ శివశంకర్, రామిశెట్టి ఆదేశ్వరరావు ప్రసంగిస్తారని అన్నారు. ఆ సభలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి వారిచే సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు. సభలో గోడపత్రికను సింగారావు, బొల్లిముంత కృష్ణ, బాలస్వామి, కిరణ్‌బాబు, పాశం వెంకటేష్, ఎ.ఐ.ఎస్.ఎఫ్. శివ, పరచూరి వెంకటేశ్వరరావు తదితరులు ఆవిష్కరించారు.

గుంటూరు మలబార్‌లో 'ఆర్టిస్ట్రీ' ఎగ్జిబిషన్ ప్రారంభించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం: గివెరీ వారు అత్యధిక డిజైన్లతో ప్రదర్శించిన ఆర్టిస్ట్రీ ప్రదర్శన ఎంతో ఆకర్షణీయంగా ఉందని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్ళ మాధవి అన్నారు. ఈ మేరకు శుక్రవారం స్థానిక లక్ష్మీపురంలో ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్‌లో విశిష్ట ఆభరణాలు కలిగిన ఆర్టిస్ట్రీ ప్రదర్శనను ప్రముఖ ఆంకాలజిస్ట్ డాక్టర్ టి.మహతి, వ్యాపారవేత్త పెద్ది రమణారావులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యాపార రంగంలోనే కాక సేవా రంగంలో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యాజమాన్యం అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. మైన్ ధ్రువీకరించిన వజ్రాభరణాలు.. వివాహం, పార్టీ సంబరాల కోసం 'ఎరా', అన్ కట్ వజ్రాలతో పొదిగిన 'ప్రేష్య', జాతి రత్నాల సముదాయం కలిగిన 'యత్నిక్స్', హస్తకళ నైపుణ్యంతో తయారుచేసిన ఆభరణాలు 'జోలో' లాంటి ఎన్నో అధునాతన డిజైన్లతో కూడిన ఆభరణాలను ఈ ప్రదర్శనలో ఉంచటం జరిగిందన్నారు. తొలుత ఈ ప్రదర్శనలో ఉంచిన బంగారు, వజ్రాభరణాలను.. జాతీయ రత్న ఆభరణాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో స్టోర్ హెడ్ నదీర్, మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్, షో రూమ్ సిబ్బంది, పలువురు కస్టమర్లు పాల్గొన్నారు.

గ్రీవెన్స్ డే రద్దు.. నిరాశతో వెనుదిరిగిన రైతులు

విశాలాంధ్ర-తుళ్లూరు : శ్రావణ శుక్రవారం సందర్భంగా ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించాల్సిన గ్రీవెన్స్ డే రద్దు అయింది. ఈ విషయాన్ని ముందుగా తెలియజేయకపోవడంతో దూర ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. తమ సమస్యలు వినిపించలేకపోయిన రైతులు నిరాశతో వెనుదిరిగారు. వందలాది కిలోమీటర్లు ప్రయాణించి వచ్చిన రైతులు భూసంబంధిత సమస్యలతో పాటు, సీఆర్‌డీఏ పరిధిలో కౌలు జమకాని, కౌలు చెల్లింపుల వ్యవహారాలపై అధికారులను కలవాలనే ఉద్దేశంతో కార్యాలయానికి చేరుకున్నారు. అయితే కార్యాలయంలో సిబ్బంది లేనందువల్ల వారు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. సీఆర్‌డీఏ కౌలు పొందే రైతులు కూడా ఈ పరిస్థితితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఇప్పటికే మా కౌలు చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయి. సమస్య చెప్పుకోవడానికి వచ్చాం. ఇక్కడకు వచ్చేసరికి అధికారులు లేకుంటే మాకు న్యాయం ఎప్పుడు అంటూ వారు వాపోయారు. వారానికి ఒక్కరోజే సమస్యలు వినే రోజు ఉంటుంది. అదే రోజు సెలవంటూ రద్దు చేస్తే, మళ్లీ ఎప్పుడు వస్తాం? మా విన్నపాల దారిదీపం ఎక్కడ? అని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు సమస్యలతో సతమతమవుతున్న రైతులను ముందుగానే సమాచారం ఇవ్వకుండా తిరగమండించడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని వారు మండిపడ్డారు. ప్రజాసేవకు ఉన్న ప్రాధాన్యతను గుర్తించి, ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

ఘనంగా నిర్మల ఫార్మసీలో జాతీయ సదస్సు

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి లోని నిర్మల ఫార్మసీ కళాశాల ఆధ్వర్యంలో 'నెక్స్ట్ జెన్ బయో ఇన్ఫార్మాటిక్స్ ఇంటిగ్రేటెడ్ ఏఐ టూల్స్, ట్రెండ్స్ ఫర్ డ్రగ్ డిస్కవరీ అండ్ డెవలప్మెంట్' అనే అంశంపై రెండు రోజుల పాటు డీబీటీ-సీటీఈఎఫ్ స్పాన్సర్డ్ జాతీయ సదస్సు ఘనంగా నిర్వహించారు. సదస్సు విద్యార్థుల స్వాగతగీతం, నృత్య ప్రదర్శనలతో వైభవంగా ప్రారంభమైంది. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ బి.పాముల రెడ్డి అతిథులకు స్వాగతం పలికారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ సిస్టర్ జి.నిర్మల జ్యోతి ప్రారంభ సందేశం అందించారు. రెండు రోజుల సదస్సుకు దేశవ్యాప్తంగా 68 కళాశాలల నుంచి 670 మంది విద్యార్థులు హాజరయ్యారు. శాస్త్రీయ అవగాహనతో పాటు ప్రాక్టికల్ శిక్షణ కల్పించడం ఈ సదస్సు ప్రత్యేకత. ముఖ్య అతిథులుగా ప్రొఫెసర్ జి.సింహాచలం(ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఇ/సి రిజిస్ట్రార్), డాక్టర్ జి.ప్రశాంతి, కళాశాల డైరెక్టర్ సిస్టర్ డాక్టర్ యు.శౌరీలు ప్రసంగించారు. అనంతరం ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ జి.స్వప్న సదస్సు ఉద్దేశ్యాన్ని వివరించారు. ఈ సందర్భంగా సదస్సు సావనీర్‌ను అతిథులు విడుదల చేశారు. ఖ్యాతిగాంచిన నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ ఎం.రాజశేఖర్ రెడ్డి, డాక్టర్ జానకి రామయ్య మేకల, డాక్టర్ కె.నరసింహ రాజు, ప్రొఫెసర్ పెరుగు శ్యామ్, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి బోనం తదితరులు తమ అనుభవాలను పంచుకున్నారు. విద్యార్థులు పోస్టర్, ఒరల్ ప్రెజెంటేషన్ల ద్వారా తమ పరిశోధనా ప్రతిభను ప్రదర్శించగా, సెంట్రల్ ఇన్స్ట్రుమెంటేషన్ ల్యాబ్, ఫార్మకాలజీ సాఫ్ట్‌వేర్‌పై ప్రత్యేక వర్క్‌షాప్‌లు, ప్రాక్టికల్ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా డాక్టర్ ఎంవీ నాగభూషణం, డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి, డాక్టర్ నీరజ కామాక్షి, డాక్టర్ పి.భార్గవ భూషణ రావు, డాక్టర్ డి.సందీప్ తదితరులు పాల్గొన్నారు. ముగింపు కార్యక్రమంలో చేబ్రోలు హనుమయ్య ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.విద్యాధర్, కేసీ రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ సయ్యద్ మున్నీర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. పోస్టర్, ఒరల్ ప్రెజెంటేషన్లలో విజేతలకు బహుమతులు అందజేసి, అతిథులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

ఘనంగా శ్రావణమాస ఉత్సవాలు

విశాలాంధ్ర-దుగ్గిరాల: మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీమహంకాళి అమ్మవారి దేవస్థానంలో గత నెల 25 నుంచి శ్రావణమాస ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మూడవ శుక్రవారం అమ్మవారి దేవస్థాన ప్రాంగణంలో సామూహిక శ్రావణ లక్ష్మీ వ్రతం నిర్వహించారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిపారు. గ్రామాల నుంచే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి భక్తులు మహిళలు విశేషంగా పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్య శర్మ, మణిశర్మ,తారకనాథ్ అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. మహిళ భక్తులకు పసుపు, కుంకుమ, పుష్పాలు, పండ్లు పంపిణీ చేశారు. హైదరాబాదుకు చెందిన నిర్మాత అశ్విని దత్ ఇత్తడితో తయారుచేసిన పంచ లోహాల విగ్రహాలను ఆలయానికి అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి కోగంటి సునీల్ కుమార్, ఆలయ ట్రస్టీ దేవాభక్తుని రంగప్రసాద్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ట్రస్ట్ బోర్డు నియామకానికి నోటిఫికేషన్ జారీ

విశాలాంధ్ర-పెదకాకాని : విజయవాడ దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆదేశాల మేరకు పెదకాకాని శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంనకు ధర్మకర్తల మండలి నియామక నిమిత్తం ఆసక్తి గల అభ్యర్థులు దేవాలయ కార్యాలయం పనివేళలో అప్లికేషన్ ఉచితంగా పొందగలరని ఆలయ ఉప కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ప్రకటన చేసిన 20 రోజులలోపు దేవాలయ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు.

నేడు ప్రపంచ గిరిజన దినోత్సవం

విశాలాంధ్ర-తెనాలి : శనివారం తెనాలి కొత్తపేటలోని తెనాలి రామకృష్ణ కవి కళాక్షేత్రంలో అభయాంజనేయస్వామి నాట్యమండలి ఆధ్వర్యంలో రాత్రి 7 గంటలకు ప్రపంచ గిరిజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిమవాసి గిరిజనుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు సిహెచ్. సూర్యం, కట్టా సాంబశివరావు, ఎ.వి.ప్రసాద్ తెలిపారు. సభానంతరం అభయాంజనేయస్వామి నాట్యమండలి వారు రాజనర్తకి అను పద్య నాటకం ప్రదర్శించనున్నట్లు తెలిపారు. అందరూ ఆహ్వానితులే నన్నారు. పద్య నాటకంలో చందు సూర్యం, కట్టా సాంబశివరావు, ఆనందవర ప్రసాద్, అరుణకుమారి, జ్యోతి, ఝాన్సీ, శేషుబాబు, పుల్లారావు, కొండలరావులు నటిస్తారని పేర్కొన్నారు.

రోడ్డు దాటుతూ యువకుడి దుర్మరణం



విశాలాంధ్ర-పెదకాకాని : మండల కేంద్రమైన పెద కాకానిలోని ఆటో నగర్ సమీపంలో శుక్రవారం తెల్లవారుజామున ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న గుంటూరు పరమయ్యకుంటకు చెందిన రాచకొండ బుల్లిబాబు(32) తెల్లవారుజామున టీ తాగటం కోసం రోడ్డు దాటుతుండగా విజయవాడ వైపు వెళుతున్న లారీ నాయుడు హోటల్ సమీపంలో యువకుడిని ఢీ కొట్టి ఈడ్చుకొని వెళ్ళటంతో బుల్లి బాబు అక్కడికి అక్కడే మృతిచెందాడు. పోలీసులు వెంటనే సమాచారాన్ని అందుకుని లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకోవాలని ప్రయత్నించగా లారీ వదిలి వెళ్లిపోయాడని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సీఐ టీపీ నారాయణస్వామి తెలియజేశారు.

గిరిజనుల హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు పరచటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు బి శ్రీనునాయక్ విమర్శించారు. పట్టణంలోని ఎన్ఆర్టీ సెంటర్‌లో ఉన్న సంఘ కార్యాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అందరి కంటే అన్ని విధాలుగా దోపిడీకి గురి అవుతున్నది గిరిజనులేనని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య,వైద్యం, ఉపాధి, ఆర్థిక అసమానతల గురించి అవగాహన లేక గిరిజన ప్రజలు వెనుకబడి పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినా గిరిజన ప్రజల తలరాతలు మారడం లేదన్నారు. గిరిజనుల స్థితిగతులను అధ్యయనం చేసిన ఐక్యరాజ్యసమితి ఏడు అంశాలపై తీర్మానం చేసిందని తెలిపారు. స్వయంగా నిర్ణయం తీసుకొనే హక్కు, వివక్ష నుంచి కాపాడుకొనే హక్కు, సమాజంలో అందరితో పాటు మనుగడ సాగించే హక్కు వంటి కల్పించాలని తీర్మానం చేసిందన్నారు. గిరిజన హక్కుల కోసం అనేక మంది నాయకులు చేసిన పోరాట ఫలితంగా 1993 ఆగస్టు 9న గిరిజన దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో శనివారం సీపీఐ కార్యాలయ భవనంలో నిర్వహిస్తున్న గిరిజన దినోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కంటి వైద్యుడు నల్లమోతు మృతి

విశాలాంధ్ర-చిలకలూరిపేట: సీనియర్ కంటి వైద్యుడు, రాయుడు కంటి ఆసుపత్రి అధినేత డాక్టర్ నల్లమోతు ప్రసాదరావు(75) అనారోగ్యంతో శుక్రవారం కన్ను మూశారు. కొన్ని రోజుల కిందట అనారోగ్యానికి గురికాగా గుంటూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలలో చికిత్స తీసుకుంటూ అక్కడే తుది శ్వాస విడిచారు. పట్టణంలోని సుబ్బయ్యతోటలో రాయుడు కంటి ఆసుపత్రి స్థాపించి గత నాలుగు దశాబ్దాలుగా మంచి హస్తవాసిగల కంటి వైద్యుడిగా గుర్తింపు పొందారు. ఆయనకు భార్య ఆదిశేషమ్మ, వైద్యులైన ముగ్గురు కుమారులు మురళీచంద్, రతన్‌కిషోర్, రఘువీర్‌లు ఉన్నారు. ఆయన మృతి వార్త తెలుసుకున్న పట్టణానికి చెందిన డాక్టర్లు, ఐఎంఏ సభ్యులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

నేతన్నల హామీలను అమలు చేసిన కూటమి ప్రభుత్వం

నందం అబద్ధయ్య

విశాలాంధ్ర-మంగళగిరి : ఎన్నికల ప్రచారంలో నేతన్నలకు ఇచ్చిన హామీలను శరవేగంగా అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్ధయ్య అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లా డారు. ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం చేనేత రంగానికి నూతన దిశ చూపేందుకు నిరంతరం కృషి చేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో పూర్తిగా నిర్లక్ష్యం పాలైన నేతన్నల జీవితాల్లో ఇప్పుడు వెలుగులు విరజిమ్ముతున్నాయని నేతన్నలు హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వ్యవసాయ రంగానంతరంగా అత్యధిక ప్రజలు ఆధారపడిన రంగంగా చేనేత నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో చేనేతలకు ప్రోత్సాహం కరువవ్వడంతో పాటు ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కూడా లభించలేదు. మంత్రి లోకేష్ 'యువగళం' పాదయాత్రలో చేనేత కుటుంబాల సమస్యలను ప్రత్యక్షంగా చూశారని, అందుకే వారికి నిత్య ఆదరణగా నిలిచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. రాజధాని అమరావతిలో చేనేత వారసత్వాన్ని ప్రదర్శించేందుకు హ్యాండ్లూమ్ మ్యూజియం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారన్నారు. 11వ జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలో ప్రారంభించిన పథకాలు చేనేత కుటుంబాల్లో ఆనందం నింపాయన్నారు. చేనేతలకు 200 యూనిట్లు, పవర్ లూమ్‌లకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్తు అమలులోకి తెచ్చారన్నారు. చేనేత వస్త్రాలపై 5 శాతం జీఎస్టీ మినహాయింపునకు ప్రభుత్వం ఏడాదికి రూ.15 కోట్లు చెల్లించనుందన్నారు. చంద్రబాబు నేతన్నలను వ్యాపారవేత్త లుగా తీర్చిదిద్దే ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించారని వెల్లడించారు.

గోవా గవర్నర్‌ను కలిసిన బీసీ బృందం

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : గోవాలో జరిగిన జాతీయ ఓబీసీ మహాసభలను విజయవంతంగా ముగించుకున్న బీసీ బృందం గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజును రాజభవన్‌లో మర్యాదపూర్వకంగా కలిసినట్టు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా గవర్నర్ ఆత్మీయ తేనీటి విందునిచ్చి, ఎంతో ఆప్యాయతానురాగాలతో గౌరవించారు. కేసన, బీసీ బృందం గవర్నర్‌ను ఘనంగా సత్కరించారు. జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, బాదుగున్నల శ్రీనివాస్, కొల్లూరి హనుమంతరావు, కాశీ విశ్వేశ్వర రావు, విక్రమ్ గౌడ్, పూర్ణచంద్రరావు, వేముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దళిత బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలి

విశాలాంధ్ర-మాచర్ల : దళిత బహుజనులు రాజ్యాధికారం కోసం ఉద్యమించాలని దళిత బహుజన సంక్షేమ సేవా సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కుక్కమూడి ప్రసాద్ అన్నారు. చుండూరు మారణకాండ జరిగి నేటికీ 34 ఏళ్ళు గడిచాయన్నారు. ఈ సందర్భంగా మాచర్ల పట్టణంలోని అంబేద్కర్ పార్కులో దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రసాద్ మాట్లాడుతూ చుండూరు ఘటన అగ్రకులాల అహంకారానికి పరాకాష్ట అని, నేటికి చుండూరు దళితుల మారణకాండలో దోషులను శిక్షించకపోవడం బాధాకరమన్నారు. దళిత నాయకులు పేరుపోగు జార్జి, కోతుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అగ్రకులాలు దళిత వాడపై దాడి చేసి ఎనిమిది మందిని హతమార్చారన్నారు. ప్రజా హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపకులు గురజాల అప్పారావు మాట్లాడుతూ ఈ సమాజంలోని ప్రజల హక్కుల కోసం ఐక్యంగా పోరాడాలని అన్నారు. కార్యక్రమంలో వెంకటనారాయణ, పరిమళ రాజారావు, అల్లి అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

కరుణానిధి వర్ధంతి

విశాలాంధ్ర- గుంటూరు కలెక్టరేట్ : భారతదేశంలోని దక్షిణాది రాష్ట్రాల రాజకీయాలకు వన్నెతెచ్చిన రాజకీయ దురంధరుడు కరుణానిధి 7వ వర్ధంతి స్థానిక గుంటూరు జేఏసీ కార్యాలయంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పలువురు కరుణానిధి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయీ బ్రాహ్మణ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తాటి కొండ నరసింహారావు మాట్లాడుతూ కరుణానిధి ఐదు సార్లు ముఖ్యమంత్రిగా 13 సార్లు అసెంబ్లీ శాసనసభ్యులుగా ఎన్నికై దక్షిణాది రాష్ట్రాలకు వన్నెతెచ్చిన గొప్ప రాజకీయతత్వవేత్తని అన్నారు. బీసీ మహాజనసభ అధ్యక్షులు సాంబశివరావు మాట్లాడుతూ ధనికవర్గ పెత్తందారులకు బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా పెరియార్ ఆలోచన విధానంతో మమేకమై జీవితకాలం నాస్తికుడిగా కొనసాగుతూ బడుగు వర్గాలకు రాజ్యాధికార దిశగా జీవితకాలం రాజకీయాలు నడిపి ఈ దేశంలో బీసీలు దేనికి తక్కువ కాదని నిరూపణ చేసిన గొప్ప రాజకీయ దార్శకుడు కరుణానిధి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన పొలిటికల్ సెంటర్ కోఆర్డినేటర్ సాదు మల్యాద్రి, వీసీకే పార్టీ మహిళా అధ్యక్షురాలు కె.జయసుధ, రైతు కూలీ సంఘం అధ్యక్షులు పాటిబండ్ల కోటేశ్వరరావు, బహుజన ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ సికా సురేష్, లంబాడి హక్కుల పోరాట కమిటీ అధ్యక్షులు చంద్రనాయక్ తదితరులు పాల్గొన్నారు.

లారీ ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర-దాచేపల్లి : లారీ ఢీకొని ద్విచక్ర వాహన దారుడు మృతి చెందడంతో పాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన దుర్ఘటన శుక్రవారం దాచేపల్లి ప్రధాన రహదారిపై చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. గురజాల మండలం అంబాపురానికి చెందిన ఇద్దరు వ్యక్తులు పిడుగురాళ్ళ నుంచి ద్విచక్ర వాహనంపై తిరుగు ప్రయాణంలో ఇంటికి వెళ్తున్నారు. అయితే దాచేపల్లి వద్ద రాంగ్ రూట్‌లో ఎదురుగా లారీ వెళ్లి ఆ ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. దాంతో దానిపై ఉన్న ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అందులో ఒకరి పరిస్థితి ఆందోళన కరంగా ఉండడంతో నరసరావుపేట ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

డ్రాయింగ్ పోటీలు

విశాలాంధ్ర-తెనాలి : రోటరీక్లబ్ వైకుంఠపురం తెనాలి వారి ఆధ్వర్యంలో ఆదివారం శ్రీ అరవింద పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 1వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థులు పాల్గొనవచ్చునని తెలిపారు. పోటీలలో పాల్గొనదలచిన విద్యార్థులు డ్రాయింగ్ టీచర్ కృష్ణను సంప్రదించగలరు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 1వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
ఒ.యస్.నెం. 211/2015

బిట్వీన్:
సొదిశెట్టి వెంకట కృష్ణ చైతన్య. ...వాది
మరియు
సొదిశెట్టి చంద్రకాంతమ్మ వగైరాలు ...ప్రతివాదులు

టు,
D-10: షేక్ సబీనా బేగం, తండ్రి.లేటు షేక్ అహ్మద్ అలీ, నివాసం డోర్ నెం.67-174,గంజి బజార్,బారా ఇమామ్ పంజా,వార్డు నెం.13, గుంటూరు (సిట & జిల్లా).

పై నెంబరు దావాలో10వ ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు అర్డరు వేస్తూ ది.11-08-2025కి వాయిదావేసినారు. కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:11-08-2025

యస్. ఏడుకొండలు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

వైభవంగా వరలక్ష్మీవ్రతం

విశాలాంధ్ర-దుర్గి : మండలంలో శ్రావణ శుక్రవారంను పురస్కరించుకొని దుర్గాదేవి, వాసవీమాత, సరస్వతి అమ్మవారికి గంగా భ్రమరాంబదేవి, లక్ష్మీ దేవి ఆలయాలలో శ్రావణ వరలక్ష్మి వ్రతంను భక్తులు భక్తిశ్రద్ధలతో వైభవంగా నిర్వహించారు. ఆలయాలలో వరలక్ష్మి వ్రతం, కుంకు మార్చనలు వేదపండితుల మంత్రోచ్ఛారణల నడుమ కొనసాగించారు. సాయంత్రం దుర్గి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గంగా భ్రమరాంబా సమేత నగరేశ్వర, నాగేశ్వర, ఓంకారేశ్వర స్వామి వారి దేవస్థానంలో లలితా సహస్ర నామ పారాయణం జరిగింది.

VIRAT CRANE INDUSTRIES LTD.,
CIN No: L74999AP1992PLC014392 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF THE UNAUDITED FINANCIAL RESULTS FOR THE 1ST QUARTER ENDED ON 30-06-2025 (Rs.In Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended 30-06-2025 (Unaudited)	Quarter Ended 31-03-2025 (Audited)	Quarter Ended 30-06-2024 (Unaudited)	Year Ended 31-03-2025 (Audited)
1	Total Income from Operations	4054.29	4020.14	3098.66	13921.65
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	(107.91)	(81.66)	294.69	629.65
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	(107.91)	(81.66)	294.69	629.65
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptiona and/or Extraordinary items)	(107.91)	(81.66)	220.52	466.55
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	(107.91)	(81.66)	220.52	466.55
6	Equity Share Capital	2042.38	2042.38	2042.38	2042.38
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	4723.84	4831.75	4559.88	4831.75
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic: Diluted:	(0.53) (0.53)	(0.40) (0.40)	1.08 1.08	2.28 2.28

Notes : 1) The above results for the quarter ended June 30, 2025 were reviewed and recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 07-Aug-2025. These results for the quarter ended June 30, 2025 have been reviewed by the statutory auditors of the company in terms of regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulation, 2015 (as amended). They have given an unqualified report on the above results.
2) This statement has prepared in accordance with the Companies (Indian Accounting Standards) Rules, 2015 (Ind AS) (as amended) prescribed under section 133 of the Companies Act, 2013 (as amended) and other recognised accounting practices and policies to the extent applicable.
3) The Company is presently operating in only one business segment i.e. Dairy Products.
4) The Adavinekkalam plant underwent its trial run at the end of December 2024 and the first week of January 2025, subsequently commencing commercial operations. This transition led to increased operational expenses and depreciation, contributing to a negative profit for Q4 of F.Y. 2024-25 and also for QI of F.Y. 2025-26. The company management anticipates that the plant will achieve breakeven during Q3 of F.Y. 2025-26. This scenario is common in the industrial sector, where new plants often experience initial financial strain due to ramp-up costs. However, with optimized operations and increased production efficiency, the plant is expected to reach breakeven as projected.
5) Previous period figures are re-arrange/re-grouped wherever necessary, in line with the current period presentation.
6) The detailed above said financial results is also available on the website: https://viratcraneindustries.com

Place : GUNTUR
Date : 08-08-2025
on behalf of the Board of Directors
Sd/- G.V.S.L. KANTHA RAO
(Managing Director)
Scan this QR Code for viewing full Financial Report.

CRANE INFRASTRUCTURE LIMITED
CIN NO : L45209AP2008PLC059135 Website: www.cranegroup.in
D.No. 25-18-54,OPP.Crane Betel Nut Powder Works Office, Main Road, Sampath Nagar, GUNTUR. Ph.: 0863-2223311

STATEMENT OF THE UNAUDITED FINANCIAL RESULTS FOR THE 1ST QUARTER ENDED ON 30-06-2025 (Rs. in Lakhs)

Sl. No.	Particulars	Quarter Ended 30-06-2025 (Unaudited)	Quarter Ended 31-03-2025 (Audited)	Quarter Ended 30-06-2024 (Unaudited)	Year Ended 31-03-2025 (Audited)
1	Total Income from Operations	35.30	35.30	31.24	137.15
2	Net Profit / (Loss) for the period (before Tax, Exceptional and/or Extraordinary items)	14.52	28.90	21.63	85.03
3	Net Profit / (Loss) for the period before tax (after Exceptional and/or Extraordinary items)	14.52	28.90	21.63	85.03
4	Net Profit / (Loss) for the period after tax (after Exceptional and/or Extraordinary items)	11.81	23.33	17.74	66.35
5	Total Comprehensive Income for the period [Comprising Profit / (Loss) for the period (after tax) and Other Comprehensive Income (after tax)]	11.81	23.33	17.74	66.35
6	Equity Share Capital	724.20	724.20	724.20	724.20
7	Reserves (excluding Revaluation Reserve) as shown in the Audited Balance Sheet of the previous year	660.85	649.05	600.43	649.05
8	Earnings Per Share (of Rs.10/- each) (for Continuing and discontinued operations) - Basic: Diluted:	0.16 0.16	0.32 0.32	0.24 0.24	0.92 0.92

Note : 1) The unaudited financial results for the quarter ended June 30, 2025 were recommended by the audit committee and approved by the Board of Directors in its meeting held on 07-Aug-2025. The above results for the quarter ended June, 2025 have been reviewed by the Statutory auditors of the company in terms of Regulation 33 of the SEBI (Listing obligations and Disclosure Requirements) Regulations, 2015. However, the Company's Management has excercised necessary due deligence to ensure that the financial results provide a true and fair view of its affairs.
2) The format for un-audited quarterly results as prescribed in SEBI's Circular CIR/CFD/CMD/15/2015 dated: November 30, 2015 has been modified to comply with requirements of SEBI's circular dated July 5, 2016 IND AS and schedule III, (Divison II) to the Companies Act, 2013 applicable to companies that are required to comply with IND AS.
3) Previous period figures are re-arranged/ re-grouped wherever necessary.
4) The detailed above said financial results is also available on the website: https://craneinfrastructure.com

Place : GUNTUR
Date : 08-08-2025
By order of the Board
Sd/- K.PRAVEEN
(Executive Director)
Scan this QR Code for viewing full Financial Report.

ప్రభుత్వ నిబంధనలు పాటించని పాఠశాలలు

విశాలాంధ్ర- గన్నవరం : వరలక్ష్మి వ్రతం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించినప్పటికీ, శ్రీ చైతన్య స్కూల్ గన్నవరం అక్రమంగా 10వ తరగతి విద్యార్థులకు తరగతులు నిర్వహించారు. విద్యార్థులనుంచి సమాచారం అందిన వెంటనే, ఏఐఎస్ఎఫ్ గన్నవరం కార్యదర్శి వేములపల్లి గేయ ధీరజ్ (సిద్ధు) ఆధ్వర్యంలో వేణు, రోహిత్, తారుసాయి, జీవన్, ప్రేమ్, బాబీ ఏఐఎస్ఎఫ్ సభ్యులు స్కూల్‌కి వెళ్లి, అక్కడ జరుగుతున్న తరగతులను నిలిపి వేశారు. ఉత్సవ దినాల్లోనూ విద్యార్థులపై ఒత్తిడి తెచ్చే ప్రైవేట్ విద్యాసంస్థల తీరు బాధాకరం. ఇది విద్యార్థి హక్కులకు విరుద్ధమని ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా బహిరంగ హెచ్చరిక ఇస్తోంది.

మొవ్వ మండలంలో వరలక్ష్మి శోభ

విశాలాంధ్ర-కూచిపూడి: శ్రావణమాసం పౌర్ణమి ముందు వచ్చిన మూడవ శుక్రవారం గ్రామాలలో వర లక్ష్మి వ్రతాలు నిర్వహించుకున్నారు. అలాగే మహిళలు నోములు నోచుకుని ముత్తైదువులకు వాయనాలు ఇచ్చు కున్నారు. పలు దేవాలయాలలో మంగళవాయిద్యాల నడుమ ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయాల సైతం భక్తులతో సందడిగా మారాయి. కూచిపూడి శ్రీబాలాత్రిపురసుందరి సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బాలమ్మ వరలక్ష్మీ దేవిగా ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రదోష సమయంలో అమ్మవారి సన్నిధిలో మహిళలు లలిత పారాయణ నిర్వహిస్తుండగా శ్రీ చక్రానికి బంగారు పూలతో అర్చకులు పెనుమూడి పూర్ణ చంద్రశేఖరశర్మ, పెనుమూడి సతీష్‌కుమార్ శర్మ, పెనుమూడి సుబ్రహ్మణ్య శాస్త్రి (బాబి) పూజలు నిర్వ హించి ఉత్సవమూర్తులకు ఊంజలసేవనిర్వహించి ప్రత్యేక దీపాలను వెలిగించారు. అలాగే కూచిపూడిలో ఏకాంబ రేశ్వర స్వామి దేవాలయం, పెదపూడి, చినముత్తేవి, అయ్యంకి, నిడుమోలు, కాజ, మొవ్వ, గూడపాడు దేవాలయాలలో అమ్మవారికి పూజలు నిర్వహించారు.

తల్లి మురిపాలు బిడ్డకు అమృతం

అంగన్వాడీ సూపర్‌వైజర్ నాగ పద్మావతి

విశాలాంధ్ర-గన్నవరం: తల్లి మురిపాలు బిడ్డకు అమృతంతో సమానమని అంగన్వాడీ సూపర్వైజర్ జె నాగ పద్మావతి అన్నారు. శుక్రవారం గన్నవరం మండలం చిన్న అవుటుపల్లి పిన్నమనేని సిద్ధార్థ ఆసుపత్రిలో తల్లిపాలు వారోత్సవాలు సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బిడ్డకు గంటలోపు మురిపాలు పట్టించటంతో బిడ్డకు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. గర్భవతులు బాలింతలు ఈ విషయాన్ని అవగాహన చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ జె నాగ పద్మావతి, సత్యవాణి, డాక్టర్స్, నర్సులు గర్భవతులు బాలింతలు అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుద్ధ్య కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి

విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పారిశుద్ధ్య కార్మికుల జీతాలు రూ.26 వేలకు తగ్గకుండా చెల్లించాలని విజయవాడ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బుద్ధ రాజా అన్నారు. శుక్రవారం ఉదయం 55వ డివిజన్ శానిటరీ కార్యాలయం వద్ద జరిగిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని మాట్లాడుతూ జీతాల మీద ఆధారపడి జీవించే పారిశుద్ధ్య కార్మికులు చాలీచాలని జీతాలతో పనిచేస్తూ ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, నిత్యవసరాలను చెల్లించలేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీస వేతనం అమలు చేయకుండానే అరకొర జీతాలతో పనిచేస్తున్న వీరు కష్టపడుతూ కూడా దుర్భరమైన జీవితాలను గడుపుతున్నారన్నారు. మరోవక్క పని భారం కూడా పెరిగి అనారోగ్యం పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశాలున్నా పాలకులకు పట్టకపోవటం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షులు ఎస్వీఎస్ చలం, ఏఐటీయూసీ నాయకులు పగిడి కత్తుల రాము, మురుగేషన్ రాము, యూనియన్ గౌరవాధ్యక్షులు జక్కి జేమ్స్, సహాయ కార్యదర్శి తుపాకుల ప్రతాప్, కోశాధికారి తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు విస్తరణలో వివక్షత

- మంత్రి పార్థసారధి పగలకొట్టొద్దన్నాడు అన్న పాలకులు?

విశాలాంధ్ర- ఉయ్యూరు: పట్టణంలో జీవన అభివృద్ధి పరిచిన వివిధ రహదారుల నిర్మాణంలో పాలకులు వివక్షత ప్రదర్శిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇటీవల స్థానిక శివాలయం వెంబడి ఉన్న మేదర బజార్ విస్తరణ పనులను నగర పంచాయతీ చేపట్టింది. అందులో భాగంగా నివాసాల ముందున్న మెట్లను, చెట్లను నిర్దాక్షిణ్యంగా తొలగించారు. ఈ తొలగింపే నేడు వివాదానికి దారి తీసింది. ఈ రోడ్ లో ఉన్న కొంతమంది ఇళ్ళ ముందు ఉన్న మెట్లును తొలగించడంలో పాలకులు వివక్షతకు పాల్పడ్డారనేది స్పష్టంగా కనబడుతోంది. ఆర్థికంగా, కులపరంగా, రాజకీయపరంగా అండదండలు ఉన్నవారి ఇళ్ళ ముందు మెట్లను, చెట్లను తొలగించకపోవడం మిగిలిన వారిని ఆగ్రహానికి గురి చేసింది. రోడ్డు నిర్మాణ పనులు పరిశీలించేందుకు వచ్చిన చైర్మన్‌ను ఆ రోడ్డులోని వివక్షతకు గురైన ఆ ప్రాంత ప్రజలలో కొంతమంది ప్రశ్నించడంతో మెట్లను మంత్రి పార్థసారధి పగలగొట్టొద్దు అన్నాడని, పట్టణ ప్రథమ పౌరుడు ప్రకటించడం అందర్నీ ఆశ్చర్యపరచింది. నిజంగా మంత్రిగారు ఆదేశించారా? లేక వివక్షతతో రాజకీయ లబ్ది

కోసం చైర్మన్ అలా ప్రకటించారా? మంత్రిగారి కులస్తులకు ఒక న్యాయం, మిగతా వారికి మరొక న్యాయమా? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇదే తరహాలో స్థానిక కాటూరు రోడ్‌లో పెత్తందారుల, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల మెప్పుకోసం ఏకంగా 80 అడుగుల రోడ్డు నిర్మించడం కూడా పట్టణంలో చర్చనీయాంశమైంది.

మైధిలికి తెలంగాణ రాజీవ్ పురస్కారం

విశాలాంధ్ర- ఉయ్యూరు : స్థానిక సిరి (గ్రాఫిక్స్) అధినేత నాగచంద్ర కుమార్తె మైధిలికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే రాజీవ్ పురస్కార ప్రతిభ అవార్డు లభించింది. ఉయ్యూరు ఎంవిఎస్ఎన్ మైధిలి కూచిపూడి క్లాసికల్ డాన్సర్, సెమీ క్లాసికల్ డాన్సర్, సర్టిఫికెట్ డిప్లొమా డిస్టింక్షన్ హోల్డర్ 300 స్టేజ్ ప్రదర్శనలు చేసి సీసీ ఆర్టీ స్కాలర్‌షిప్ పొందుతోంది. నాట్య భూషణ్ నేషనల్ అవార్డు, నాట్య కళా పద్మం అవార్డు, నాట్య వల్లిక అవార్డు, సమృద్ధి నృత్య సమ్మాన్ అవార్డు, నాట్య శిరోమణి అవార్డు, ఇస్కాన్ సంస్థ అందించే అవార్డులు 2సార్లు అందుకుంది. గురువారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ ప్రతిభ పురస్కార్ అవార్డు తెలంగాణ రాష్ట్ర సాంస్కృతికశాఖ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి చేతుల మీదుగా రాజీవ్ ప్రతిభ పురస్కారాన్ని అందుకున్నట్లు చంద్ర ఒక ప్రకటనలో తెలిపారు.

పార్టీలకతీతంగా ఆర్థిక సాయం

విశాలాంధ్ర- కూచిపూడి : మొవ్వమండలం కోసూరు గ్రామంలో పార్టీలకతీతంగాఅర్హతను ప్రామాణికంగా తీసుకొని సీఎం సహాయ నిధి నుంచి ఆర్థిక సహకారం అందించినట్లు పామర్రు నియోజకవర్గం శాసనసభ్యులు వర్ల కుమార్‌రాజా పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పాలక మండలి మాజీ సభ్యుడు, వైసీపీ పార్టీకి చెందిన దొక్కు ప్రసాద్ అనారోగ్యంతో హాస్పిటల్‌లో చికిత్స చేయించుకున్న తర్వాత ముఖ్యమంత్రి సహాయనిధికి చేసుకున్న దరఖాస్తుతో అతనికి రూ.91వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేసినట్లు ప్రకటించారు. కోసూరు గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకుల ద్వారా ప్రసాద్ వైసీపీ కార్యకర్త అని తెలిసినా కూడా అర్హులైన లబ్ధిదారులకు అందరికీ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించి చేయూతనివ్వటమేమా లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లింగమనేని రామలింగేశ్వరరావు, పంచాయతీ ఉప సర్పంచ్ చిందా రామకృష్ణ రాజు, పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-విజయవాడ : నగరంలోని బృందావన్ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో ఈ నెల 9వ తేదీ ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ కార్యనిర్వాహక ఇంజనీర్ పి రవీంద్రబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రాంతంలో విద్యుత్ మరమ్మత్తులు, సర్దుబాటు పనులు జరుగుతున్నాయని తెలిపారు. పిచ్చయ్య స్ట్రీట్, వైవీరావు హాస్పటల్ ఏరియా, బందర్ రోడ్డు భీమ గోల్డ్ నుండి పీవీఆర్ మాల్ వరకు కళానికేతన్ నుండి ఒకే సిల్వ్ వరకు తదితర ప్రాంతంలోని విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

వివాహ వేడుకలో ఎమ్మెల్యే వర్ల

విశాలాంధ్ర-పెదపారుపూడి: పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ బీసీ నాయకుడు, చినపారు పూడి గ్రామానికి చెందిన దానబోయిన వెంకట నారాయణ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని దంపతులను పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా తో పాటు గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, మాజీ ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన, టిడిపి మండల శాఖ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబులు ఆశీర్వదించారు. అనంతరం గురువిందగుంట గ్రామంలో దుంగ గంగారత్నం నకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ. 46,051లు చెక్కును ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, గౌడ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ వీరంకి గురుమూర్తిల చేతుల మీదుగా పంపిణీ చేశారు. అదే గ్రామంలో టిడిపి నాయకుడు గంజి బాపిరాజు సతీమణి ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో కూచిపూడి సుబ్బయ్య, దగాని లెనిన్ బాబు, పిట్టు సురేష్, దాసు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

ఐదేళ్ల చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగింత

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : సరిగా తన కన్నవారి పేరు, వివరాలు చెప్పలేని ఐదు సంవ త్సరాల చిన్నారి అమ్మమ్మ ఇంటి నుండి ఒంటరిగా నడుచుకుంటూ తన తల్లిదండ్రుల వద్దకు వెళ్లాలని రోడ్డుపై అటుఇటు తిరుగుతున్న చిన్నారిని శక్తి టీం సిబ్బంది గుర్తించి పాప వద్దకు వెళ్లి వివ రాలు అడిగి తన తల్లిదండ్రుల వద్దకు సురక్షితంగా చేర్చిన శక్తి టీం సిబ్బ ంది వివరాలను తెలుసుకుని తల్లిదండ్రులకు అప్పగించిన శక్తి టీం సిబ్బ ంది, కంకిపాడు పోలీస్ స్టేషన్ పరిధిలోని పులి రామారావు నగర్‌కి చెందిన భాస్కర్, వరలక్ష్మీ కుమార్తె లోడె లలితను పెనమలూరులో ఉన్న అమ్మమ్మ ఇంటి వద్ద వారం రోజుల క్రితం వదిలి వచ్చారు. అమ్మమ్మ దగ్గర ఆడుకుం టున్న లలితను పనికి వెళుతూ దగ్గర బంధువు వద్ద పాపను విడిచివెళ్లింది. సరిగా చూడడం లేదని భావించిన ఐదు సంవత్సరాల లలిత వాళ్ళ తల్లి దండ్రుల వద్దకు వెళ్లాలని ఎవరికి తెలియకుండా ఇంటి నుండి బయటకు వచ్చేసి సుమారు నాలుగు కిలో మీటర్ల దూరం నడుచుకుంటూ కంకిపాడు రోడ్డుపై వెళ్తు ఉండడాన్ని అక్కడ విధులు నిర్వహించే శక్తి టీం సిబ్బంది సామ్రాజ్యం గమనించి దగ్గరకు వెళ్లి విచారించారు. ఒక యువకుని ద్వారా పాప వివరాలు తెలియడంతో పాప తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించారు. పాప తల్లిదండ్రులు వారే అని నిర్ధారణ చేసుకున్న పిమ్మట పాపను కంకిపాడు ఇన్స్పెక్టర్ జె. మురళీకృష్ణ, ఎస్సైలు సందీప్, తాతా చార్యులు సమక్షంలో సురక్షితంగా వారికి అప్పగించారు. తల్లిదండ్రులకు అప్పగించడంలో ప్రముఖ పాత్ర పోషించిన శక్తి టీం సిబ్బందిని గన్నవరం డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐ, ఎస్సైలు ప్రత్యేకంగా అభినందించారు.

వృద్ధులకు భోజనం ఏర్పాటు

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక మందపాడులోని నైట్ షెల్టర్ ఆశ్రమంలో చింత పుల్లయ్య వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలో ఉన్న వృద్ధులకు, పేదలకు పల్లయ్య కుటుంబ సభ్యులు, ఆర్కె బృదం భోజనాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణాధ్యక్షుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) మాట్లాడుతూ అన్నదానం పరబ్రహ్మ స్వరూపమన్నారు.

19న భవన నిర్మాణ కార్మికుల మహా ధర్నా

విశాలాంధ్ర-విజయవాడ(గాంధీనగర్): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్స రం పూర్తి చేసుకున్న భవన నిర్మాణ సంక్షేమ బోర్డు అమలుకు ప్రయత్నించకపోవడం బాధాకరమని తక్షణం బోర్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఈనెల 19న విజయవాడలో రాష్ట్ర స్థాయి మహాధర్నా చేప డుతున్నామని ఇఫ్టూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. రామకృష్ణ తెలిపారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్ క్లబ్ లో ఆంధ్రప్రదేశ్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్‌టియూ ఆధ్వర్యంలోఆగస్టు 19న జరిగే రాష్ట్రస్థాయి మహాధర్నాకు సంబంధించిన గోడ పోస్టర్ ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా భవన నిర్మాణ సంక్షేమ బోర్డు పునరుద్ధరిస్తామని సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని ప్రకటించి నేటికి సంవత్సరం పూర్తవుతున్న సంక్షేమ కార్మికుల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని విమర్శించారు. రాష్ట్రంలో 36 లక్షల మంది భవన నిర్మాణరంగంలో పనిచేస్తున్నారని ప్రభుత్వమే ప్రకటించింది. కేంద్రంలో సాక్షాత్తు కార్మిక శాఖ మంత్రి కార్మికుల కట్టిన నిధి దేశ వ్యాప్తంగా 40 వేల లక్షల కోట్లు మిగులు ఉన్నాయని పార్లమెంట్ సాక్షిగా ప్రకటించారు. ఈ నిధు లను భవన నిర్మాణ కార్మికుల పిల్లల చదువులకు ఇతర అవసరాలకు, ప్రమాదాలు జరిగిన మరణిం చిన కార్మికులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. పవన్ కళ్యాణ్ ఎన్నికల ప్రచారంలో నా వంతు కర్తవ్యంగా కోటి రూపా యలు సంక్షేమ బోర్డుకి విరాళం ఇస్తున్నానని ప్రకటి ంచారు. ఉప ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత విస్మరించడం ప్రజలను మోసం చేయట మేనని మండిపడ్డారు. బీసీ దబ్ల్యు రాష్ట్ర నాయ కులు జి హరికృష్ణ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇసుక సమస్య వల్ల భనిర్మాణ కార్మికులు ఉపాధి లేక ఆకలితో మరణిం చిన పరిస్థితి ఉంది. నిర్మాణరంగంలో ఉండే కార్మికులను అనేక హామీ లతో ప్రకటించడంతో కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసిన కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఇప్పుడు ప్రశ్నిస్తుంటే కూటం ప్రభుత్వం స్పందిం చకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా కార్యదర్శి హరి కృష్ణారెడ్డి, బీసీ డబ్ల్యూయూ జిల్లా కార్యదర్శి షేక్ మీరావలి, కనక రావు, మధుకాజీర్, కలాం,అల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం

సీపీఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు

విశాలాంధ్ర- మచిలీపట్నం టౌన్ : కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణను వ్యతిరేకి ంచి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవా లని సీపీఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు పిలుపునిచ్చారు. శుక్రవారం మచిలీపట్నం నవకళ సెంటర్‌లో ఎస్ఐఆర్‌కు వ్యతిరేకం ఆ మచిలీపట్నం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేప ట్టారు. ఓటర్ల జాబితాలు తప్పుల తడ కలుగా ఉన్నాయని, ఎన్నికల కమి షన్ కేంద్రం చేతిలో కీలుబొమ్మగా మారిపోయిందని వైఎస్ ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తాజాగా ఎస్ఐఆర్ పేరుతో ఓటర్ల హక్కును హరించే విధంగా పావులు కదుపు తోందన్నారు. కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు కొడాలి శర్మ, సీపీఎం నగర కార్యదర్శి బూర సుబ్ర హ్మణ్యం, సిఐటీయూ మచిలీపట్నం కన్వీనర్ చిరువోలు జయరావు, గీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు వాకా రామచంద్రరావు, కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయ కులు కే వి. గోపాలరావు, మచిలీపట్నం మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శీరంశెట్టి దుర్గా ప్రసన్నుడు, బివిస్ ఎన్ఎల్ విశ్రాంతఉద్యోగుల సంఘం నాయకులు ఎండి. యునస్, కేవిపిస్ నగర అధ్యక్షులు ఎం ఏ బెనర్జీ, ఏ. ధర్మపురి, ఈడే రామారావు తదితరులు పాల్గొన్నారు.

పది ఎలక్ట్రిక్ బైక్‌లు దగ్ధం

విశాలాంధ్ర -విజయవాడ (క్రైమ్): పార్కింగ్ చేసి ఉన్న పది ఎలక్ట్రిక్ బైకులు దగ్ధం అయ్యాయి. ఈ ఘటన శుక్రవారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న కేఎఫ్ సి సెల్లార్ లో పది ఎలక్ట్రిక్ వాహనాలు పార్కి ంగ్ చేసి ఉన్నాయి. అర్ధరాత్రి ఒక సారిగా బైక్‌లను నుంచి ఆకస్మా త్తుగా మంటలు చెలరేగాయి. కే ఎఫ్‌సి, పిజ్జా హబ్‌లో పని చేసే సిబ్బంది బయటకు పరుగులు తీశారు. భవనం నల్లటి దట్టమైన పొగతో అలుముకుంది. సెల్లార్‌లో ఉన్న పది ఎలక్ట్రిక్ బైకులు కాలి బూడిదైంది. ఘటన స్థలానికి మాచ వరం పోలీసులు, అగ్నిమాపక సిబ్బ ంది చేరుకొని మంటలను అదుపు చేశారు. ఈ ఘటన పై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

పామర్రు అగ్నిమాపక కేంద్రానికి రూ.1.25కోట్లు మంజూరు

విశాలాంధ్ర - పమిడిముక్కల: గత కొన్ని సంవత్సరా లుగా పామర్రులో అగ్నిమాపక కేంద్రం శిధిలావస్థలో వున్నా పట్టించుకునే నాథుడే లేడని నేడు కూటమి ప్రభుత్వం దానిని పునరుద్ధరణకు రూ. 1కోటి 25లక్షలు మంజూరు చేసిందని ఎమ్మెల్యే వర్ల కుమార రాజా అన్నారు. శుక్రవారం పామర్రులోని అగ్నిమాపక కేంద్రా నికి ఎమ్మెల్యే వర్ల శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ పామర్రు బడుగు బలహీన వర్గాల నియోజకవర్గ మని దీనిని పైకి తీసుకురావాల్సిన నాయకులు గతంలో గాలికి వదిలేసి దండుకోవడమే ధ్యేయంగా పనిచేశారని కాని కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక పామర్రు నియోజకవర్గంలో సీసీరోడ్లు వేయటం ఇటీవల పామర్రులో అన్న క్యాంటీన్‌కి శంకుస్థాపన చేశామని పమిడి ముక్కల మండ లంలో వేల్పూరు వంతెన కూలిపోతే యుద్ధ ప్రాతిపదికన నిర్మించామని అడ్డాడ సమీపాన ఐనంపూడిలో రూ.10.5 కోట్లతో ఇండస్ట్రియల్ పార్క్‌కి కూడా శంకు స్థాపన చేశామని తెలిపారు. కార్యక్ర మంలో కృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ వల్లూరిపల్లి గణేష్, ఏఎంసి చైర్మన్ జున్ను శోభన్ బాబు మండల బిజెపి అధ్యక్షుడు ఎం.శివకృష్ణ టీడీపీ సీనియర్ నేతలు వీరంకి వెంకటేశ్వరరావు రామాంజనేయులు ఇస్మాయిల్ డి.ఇ.జి. శ్రీనివాస రావు పామర్రు అగ్నిమాపకాధికారి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వీర్లంకమ్మ అమ్మవారు జాతర

విశాలాంధ్ర - ఘంటసాల : ఘంట సాల మండల పరిధిలోని కొత్త పల్లిలో వీర్లంకమ్మ అమ్మవారు సంబరం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ప్రతియేటా శ్రావణమాసం శుక్రవారం శ్రీకాకు ళం కృష్ణా నదిలో అమ్మవారికి స్నానం, ఆచరింప చేసి వైభవంగా జాతరను నిర్వహిస్తారు. కొలిచే వారికే కొంగు బంగారం అన్నట్లుగా ఈ జాతర నిర్వహిస్తారు. గ్రామ లో ప్రతి ఇంటికి అమ్మవారు వెళు తూ హారతులు టెంకాయలు అందుకుంటూ వుంటుంది.

IN THE COURT OF THE HONORABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II KRISHNA DISTRICT AT VIJAYAWADA.
C.C.No. 155/2023

Between:
Duvvuri Sri Rama Chandra Murthy & 4 Others
... COMPLAINANT
AND
M/s. Manyams The Shelter Provider and another
... Opposite parties

To,
4th Opposite Party: Kuchimanchi Savitri, W/o. Late Kuchimanchi Subrahmanyam, R/o. 102, Surya Heights, Visalandra Road, Vijayawada. **(LR)**
5th Opposite Party: Kuchimanchi Srinivas, S/o. Late Kuchimanchi Subrahmanyam, R/o. 102, Surya Heights, Visalandra Road, Vijayawada. **(LR)**
6th Opposite Party: Kuchimanchi Phani Kumar, S/o. Late Kuchimanchi Subrahmanyam, R/o. 102, Surya Heights, Visalandra Road, Vijayawada. **(LR)**
Please take Notice that the above complainant is filed against you the said the complainant had sent notice several times through register post as per the instructions of the Hon'ble forum but you are intentionally avoiding to receive the notices. Hence, this intimation of notice sent through paper publication on that the case is finally posted on **12.09.2025** for your appearance in the said court **at 10:30 A.M.** either in person or to engage an Advocate. If you fail to attend before the **Honourable District Consumer Disputes Redressal Commission-Ii Krishna District at Vijayawada** on that day the Commission-II will be decided in your absence.

(By the Honorable Court Order)
B.V.S. Chalapathi Rao,
P.V. Amarnath,
Advocates, Vijayawada-2
Ph: 9849015458

IN THE COURT OF THE HONORABLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION-II KRISHNA DISTRICT AT VIJAYAWADA
C.C.No. 154/2023

Between:
Kottu Ram Prasad Babu and 3 others
... COMPLAINANT
AND
M/s. Manyams The Shelter Provider and another
... Opposite parties

To,
4th Opposite Party: Kuchimanchi Savitri, W/o. Late Kuchimanchi Subrahmanyam, R/o. 102, Surya Heights, Visalandra Road, Vijayawada. **(LR)**
5th Opposite Party: Kuchimanchi Srinivas, S/o. Late Kuchimanchi Subrahmanyam, R/o. 102, Surya Heights, Visalandra Road, Vijayawada. **(LR)**
6th Opposite Party: KuchimanchiPhani Kumar, S/o. Late Kuchimanchi Subrahmanyam, R/o. 102, Surya Heights, Visalandra Road, Vijayawada. **(LR)**
Please take Notice that the above complainant is filed against you the said the complainant had sent notice several times through register post as per the instructions of the Hon'ble forum but you are intentionally avoiding to receive the notices. Hence, this intimation of notice sent through paper publication on that the case is finally posted on **12.09.2025** for your appearance in the said court **at 10:30 A.M.** either in person or to engage an Advocate. If you fail to attend before the **Honourable District Consumer Disputes Redressal Commission-Ii Krishna District at Vijayawada**on that day the Commission-II will be decided in your absence.

(By the Honorable Court Order)
B.V.S. Chalapathi Rao,
P.V. Amarnath,
Advocates, Vijayawada-2
Ph: 9849015458

ఆధ్యాత్మక చింతనతో మానసిక ప్రశాంతత

- బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే బాషా

విశాలాంధ్ర-విజయవాడ: న్యాయ వృత్తిలో పలు ఒత్తిడిలకు గురవుతున్న న్యాయవాదులకు అధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తోందని ఏసీబీ కోర్టు న్యాయమూర్తి పి భాస్కరరావు సూచించారు. ది బెజవాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం అసోసియేషన్ హాల్లో ప్రముఖ గాయని వరలక్ష్మి నారాయణచే ఆధ్యాత్మిక గాన కచేరి జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఏకే బాషా మాట్లాడుతూ వినూత్నమైన పోగడలతో అధ్యాత్మిక చింతన గల గానప్రియులను మనం దూరం చేసుకోవడం మంచి పరిణామం కాదన్నారు.వృత్తి పరమైన మానసిక ఒత్తిడిలను అధిగమించి ఆరోగ్యకరమైన జీవవిధానం మెరుగుపడేందుకు ఈ ఆధ్మాత్మిక కార్యక్ర మాలు దోహద పడతాయని సూచించారు. ఇటువంటి కళలను కాపాడుతున్న వరలక్ష్మీనారాయణకు పద్మశ్రీ అవార్డు ఇవ్వాలని కోరారు. ఏకే బాషా మాట్లాడుతూ నేటి ఆధునిక పరిస్థితుల నేపధ్యంలో సాంస్కృతిక కార్యక్రమాలకు దూరమవుతున్నామని, తరుచూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడంతో నూతన ఉత్తేజాన్ని అస్వాదించగలమని పేర్కొన్నారు. ఏపీ బార్ కౌన్సిల్ మెంబర్ చలసాని అజయ్ కుమార్ 108 దేవాలయాలలో 5000లకు పైగా కచేరీలు చేసి న్యాయవాదులకు దేవాలయమైన బెజవాడ బార్ అసోసియేషన్ లో ఈ గానకచేరి చేయటం సభ్యుల అదృష్టమని కొనియాడారు. తొలుత గాయని వరలక్ష్మీ నారాయణకు జ్ఞాపికను అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. అనంతరం సీనియర్ న్యాయవాది చీదెళ్ల నాగేశ్వరరావును బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వి హాజరత్తయ్య గుప్తా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె ఆలపించిన అన్నమయ్య కీర్తనలతో బారు సభ్యులు, సీనియర్ న్యాయ వాదులు మంత్రముగ్ధులయ్యారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ పిల్లా శ్రీనివాసరావు, జాయింట్ సెక్రెటరీ జి వరాహలక్ష్మి, గవర్నింగ్ బాడీ, సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

రక్షణ కల్పించండి

విశాలాంధ్ర-విజయ వాడ (గాంధీనగర్) : తన భర్త దొంగ సాక్ష్యాలు ద్వారా విడాకులు పొందిన తరువాత కూడా మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నాడని దీనిపై స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదని తనకు రక్షణ కల్పించాలని పెనమలూరు ప్రాంతానికి చెందిన కొక్కిలిగడ్డ లక్ష్మి ప్రభుత్వానికి,పోలీసు ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ పెళ్లైన దగ్గర నుండి తన భర్త పోతురాజు తనను అనేక రకాలుగా హింసలకు గురి చేసాడన్నారు. అన్నింటిని సహించి కాపురం చేశానని తనకు ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. తన భర్తకు ఉన్న అక్రమ సంబంధాలు విషయమై నిలదీసినందుకు తనకు అక్రమ సంబంధాలు అంటగట్టి దొంగ సాక్ష్యాలు చూపించి కోర్టు నుండి విడాకులు తీసుకున్నాడని చెప్పారు. తనను మానసిక హింసకు గురి చేస్తున్నాడని, తన దగ్గర ఉన్న డబ్బు బంగారం ఇల్లు అనుభవిస్తూ తనను చంపాలని చూస్తున్నాడని ఆరోపించారు. దీనిపై తాను పోలీసు లకు ఫిర్యాదు చేసినా ఇంత వరకు స్పందించ లేదన్నారు. తనకు తన తల్లిదండ్రులకు, పిల్లలకు పోతు రాజు అతని కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ నుండి తనకు ప్రాణాపాయం ఉందని తనకు న్యాయం చేయాలని కోరారు.

కంపాక్టర్ బిన్స్ పెంచాలి

- నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగరంలో వ్యర్థాలు అధికంగా వచ్చే ప్రాంతాల్లో కంపాక్టర్ బిన్స్ సంఖ్యను పెంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. నగర పర్యటనలో భాగంగా కమిషనర్ శుక్రవా రం లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, ఎర్ర మేడ రోడ్డు, బోయపాటి మాధవరావు వీధి, క్రీస్తురాజపురం, డెంటల్ కాలేజ్ రోడ్డు, గవర్నమెంట్ హాస్పిటల్ సర్వీస్ రోడ్డు, బిఆర్‌టిఎస్ రోడ్డు, నరసరాజు రోడ్డు, అయోధ్య నగర్ ప్రాంతాల్లో పర్య టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ పాటి మాధవరావు వీధిలో కంపాక్టర్ బిన్స్‌ని ఏర్పాటు చేయాలని, అధికారులు నగర పరిధిలో ప్రాంతాలన్నీ పర్యటించి వ్యర్థాలు ఎక్కువగా వచ్చే చోట ఎక్కువ కంపాక్టర్ బిన్స్‌ని ఏర్పాటు చేసి వ్యర్థాలు రోడ్డుపైన పడకుండా చూసుకునే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కంపాక్టర్ బిన్స్ ఏర్పాటు చేసిన చోట ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలని వ్యర్థాలు తొలగింపులో ఎలాంటి అలసత్వం వహించరాదన్నారు. పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం లేకుండా చూడాలని, నగరాన్ని పరిశుభ్రంగా ఉంచితే ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్ప వచ్చని, ప్రతిరోజు ఇంటి వద్దనే విభజించి చెత్తను సేకరిం చాలని ప్రజలకు చెత్తను విభజించే ప్రక్రియను పూర్తిగా వివరించి తడి, పొడి చెత్త విడివిడిగా సేకరించే పద్ధతిని అలవాటు చేయాలని ఆదేశించారు. అనంతరం అయోధ్య నగర్‌లోని అన్న క్యాంటీన్ వద్ద పారిశుధ్య నిర్వహణలో ఎటువంటి లోపం ఉండరాదని, త్రాగునీరు, వాడుకపు నీటి సరఫరాలో అంతరాయం ఉండరాదన్నారు. అన్న క్యాంటీ న్లకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలని ఆదేశించారు.

పాప కిడ్నాప్ కలకలం

- తండ్రి విక్రయించి కిడ్నాప్ నాటకం
- రైల్వే సీఐ

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తన మూడు సంవత్సరాల కుమార్తెను ఎవరో గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు కిడ్నాప్ చేసి తీసుకు వెళ్లిపోయారని ఒక వ్యక్తి గురువారం రాత్రి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారని అయితే అతను చెప్పిన విధానం ఒంతన లేకపోవటంతో విచారణ చేయగా ఆ వ్యక్తి తన కుమార్తెను మరొకరికి విక్రయించినట్లుగా ఒప్పుకున్నట్లు ప్రభుత్వ రైల్వే పోలీసు (జి.ఆర్.పి) సిఐ జెవి.రమణ తెలిపారు శుక్రవారం రైల్వేస్టేషన్ లోని జి ఆర్ పి కార్యాలయంలో ఆర్పీఎఫ్ సిఐ ఫతే అలీ బేగ్‌తో కలసి ఉమ్మడిగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిఐ రమణ మాట్లాడుతూ బాపట్ల జిల్లా వేటపాలెం రామన్నపేటకు చెందిన సైకం మస్తాన్ (35) అనే వ్యక్తి గురువారం రాత్రి తన మూడు సంవత్సరాల కుమార్తె శ్రావణిని ఒకటో నెంబర్ ప్లాట్‌ఫామ్ రిజర్వేషన్ కౌంటర్ వద్ద ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు కిడ్నాప్ చేశారని మరొకసారి తప్పిపోయిందని పొంతనలేని విధంగా ఫిర్యాదు చేశారన్నారు.వెంటనే రైల్వేస్టేషన్లో ఉన్న సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించగా ఒక మహిళ,పురుషుడు కలిసి పాపను అపహరించినట్లు గుర్తించామన్నారు. వెంటనే జి.ఆర్.పి.,ఆర్పీఎఫ్ ఎస్ఐ మకట్లాల్ నాయక్ నేతృత్వంలో రెండు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేయటం జరిగిందన్నారు అయితే తాము బస్టాండ్ వద్ద ఉన్న సీసీటీవీ కెమెరాలను పరిశీలించగా ఆ ఇద్దరూ అనుమానిత వ్యక్తులు పాపను తీసుకుని విజయవాడ నుండి విశాఖపట్నం వెళుతున్న ఆర్టీసీ బస్సు ఎక్కినట్లు గుర్తించామన్నారు. వెంటనే తాము బస్సు డ్రైవర్ అయిన నగరంలోని రామలింగేశ్వరనగర్‌కు చెందిన యర్రంశెట్టి వరప్రసాదకు సమాచారం ఇవ్వగా పాపతో పాటు ఆ ఇద్దరు బస్సులోనే ఉన్నట్లు ఆయన సమాచారం అందించారన్నారు.వెంటనే తాము రాజమండ్రి రైల్వే సీఐ సహకారంతో ఆ బస్సు వద్దకు వెళ్లడం జరిగిందని,అలాగే ఇక్కడి నుండి తాము కూడా వెళ్లి ఆ పాపను కాపాడి ఆ ఇద్దరినీ విజయవాడకు తీసుకురావడం జరిగిందన్నారు. రైల్వేస్టేషన్‌లో చిరుతిళ్లు విక్రయిస్తు ఉండే ప్రకాశం జిల్లా వేమవరంకు చెందిన బొల్లా శ్రీనివాసులు(44),రాజమండ్రి లోని సీతన్నపేటకు చెందిన సదేల చిన్నారి (28) అనే వారికి తన బిడ్డను విక్రయిస్తానని డబ్బు కావాలని అడగడంతో వారు పాప తండ్రికి రూ. 5వేలు నగదు అందజేసి పాపను తీసుకుని వెళ్లారన్నారు.ఈ పాపను రాజమండ్రిలో బిక్షాటన చేయడానికి తీసుకు వెళ్తున్నామని వాళ్లు తెలిపారని ఇక్కడైతే ఎవరికైనా అనుమానం రావచ్చన్న ఉద్దేశంతో అక్కడికి తీసుకెళు తున్నామని తెలిపారు అన్నారు. పాప తండ్రి గతంలో కూడా తన మూడవ పాపను అదే విధంగా ఆ ప్రాంతంలోనే విక్రయించడానికి ప్రయత్నించినప్పుడు స్థానికులు అడ్డుకోవడం జరిగిందని భార్య తెలిపిందన్నారు.ఈ ముగ్గురు నిందితుల్ని అరెస్టు చేసి కోర్టులో ఆధారపరుస్తున్నామన్నారు. పాపను కాపాడటంలో ఆర్పీఎఫ్,జీఆర్పీ సిబ్బంది తక్షణం స్పందించడంతో వల్లే తాము పట్టుకోవడంలో విజయం సాధించామని సీఐ తెలిపారు.

ఆంథే 2025ను ప్రారంభం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విద్యార్థుల ఆశయాలను విజయాలుగా మారుస్తూ 16 విజయ వంతమైన సంవత్సరాలను పూర్తి చేసుకున్న, దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి పొందిన టెస్ట్ ప్రిపరేటరీ సంస్థ ఆకాశ్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ లిమిటెడ్ తన ప్రధాన కార్యక్రమంగా ఆంథే 2025 (ఆకాశ్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్)ని ప్రారంభిస్తోందని స్టేట్ హెడ్ జేఆర్ఎస్వీ మూర్తి, ఆర్ఎస్ జీఎస్ నిశాంత్ మిశ్రా అన్నారు. శుక్రవారం బెంజ్ సర్కిల్ వద్ద ఉన్న ఆకాష్ ఇన్స్టిట్యూట్ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 9వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులకు సవాళ్లను అధిగమించి నిజమైన సమస్యల పరిష్కారకులుగా ఎదగడానికి నాణ్యమైన విద్యను అందరికీ అందించే లక్ష్యంతో ఆంథే 2025లో రూ. 250 కోట్ల విలువైన 100 శాతం వరకు స్కాలర్‌షిప్ల క్లాస్‌రూమ్, ఆకాశ్ డిజిటల్, ఇన్విక్టస్ కోర్సులకు- అలాగే రూ. 2.5 కోట్ల నగదు బహుమతులు ప్రకటించమన్నారు. వైద్యం లేదా ఇంజినీరింగ్ రంగాల్లో విజయ వంతమైన కెరీర్ కలలు కంటున్న విద్యార్థులకు ఆ అవకాశాలను అందిస్తుందన్నారు. నీట్, జేఈఈ, స్టేట్ సీఈటీస్, ఎన్టీఎస్ఈ, ఒలింపియాడ్స్ వంటి పోటీ పరీక్షల కోసం ఆకాశ్ నిపుణుల బోధనతో ఉత్తమ శిక్షణ పొందే మార్గాన్ని ఈ పరీక్ష అందిస్తుందని చెప్పారు. ఈ జాతీయ స్థాయి అర్హత, స్కాలర్‌షిప్ పరీక్ష ఆగస్టు 24 నుండి ఆగస్టు 31, సెప్టెంబర్ 7వ తేదీలలో నిర్వహి స్తారని తెలిపారు. మూడు గంటల పరీక్ష ఉదయం 10:00 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ఆన్లైన్, ఆఫ్ లైన్ విధానాల్లో అందుబాటులో ఉంటుందన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ సిహెచ్. వి.ఎస్. నరేష్, సెంట్రల్ హెడ్ కే. మహేంద్ర, ఏవోహెచ్ అర్జున్ వద్దే, గుంటూరు బ్రాంచ్ హెడ్ జి.శేషు దాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతం

విశాలాంధ్ర - గుడివాడ : పట్టణంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం భక్తులు బక్తి శ్రద్దలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పట్టణంలోని నీలమహల్ రోడ్డు విజయదుర్గా అమ్మవారి దేవ స్థానం, గంగా పార్వతీ సమేత శ్రీ గౌరీశంకర స్వామి తది తర దేవాలయల్లో మహాలక్ష్మి అమ్మవారిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా పూజరులు మాట్లాడుతూ శ్రావణమాస మూడవ శుక్రవారం వరలక్ష్మి వ్రతం ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. వరలక్ష్మీ వ్రతం సందర్భంగా స్త్రీలు జరుపుకునే ముఖ్యమైన పండగన్నారు.

విశాలాంధ్ర

విజ్ఞాన్స్ యూనివర్సిటీ-ఐఐటీ హైదరాబాద్‌ల మధ్య అవగాహన ఒప్పందం

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : విజ్ఞాన్స్ యూనివర్సిటీ-ఐఐటీ హైదరాబాద్‌ల మధ్య అవగాహన ఒప్పందం కుదిరిందని శుక్రవారం యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్‌లోని స్పాన్సర్డ్ కన్సల్టెన్సీ అండ్ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ జి.నరహరి శాస్త్రితో వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు అవగాహన ఒప్పందానికి సంబంధించిన పత్రాలను మార్చుకున్నారు. వర్సిటీ రిజిస్ట్రార్ మాట్లాడుతూ ఈ అవగాహన ఒప్పందం వలన ఉమ్మడిగా పరిశోధనలు చేయడంతో పాటు డెవలప్‌మెంట్ ప్రాజెక్టులను సులభతరం చేయవచ్చున్నారు. విద్యార్థులు, అధ్యాపకులు, పరిశోధకుల్లో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించడానికి ఉమ్మడి శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌షాప్‌లు, సెమినార్‌లు, ఇండస్ట్రీ-అకాడెమియా ఇంటరాక్షన్స్‌ను నిర్వహిస్తామన్నారు. వీటితో పాటు విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ అవకాశాలను అందించడం, ఫ్యాకల్టీ ఎక్స్ఛేంజ్, ప్రాక్టికల్ ఇండస్ట్రీ అనుభవాన్ని అందించడంతో పాటు వృత్తిపరమైన వృద్ధిని పెంపొందిస్తామన్నారు. విజ్ఞాన్ యూనివర్సిటీ విద్యార్థులకు కొన్ని కోర్సులను ఐఐటీ హైదరాబాద్ ఫ్యాకల్టీ బోధిస్తారని వెల్లడించారు. విజ్ఞాన్స్ వర్సిటీ అధ్యాపకులను ఫ్యాకల్టీ ఇమ్మర్షన్ ప్రోగ్రాం, క్వాలిటీ ఇంప్రూవ్‌మెంట్ ప్రోగ్రామ్‌లు లేదా పరస్పర అంగీకారంతో ఏదైనా ఇతర శిక్షణ కార్యక్రమాల ద్వారా శిక్షణ పొందే అవకాశాన్ని కల్పిస్తామని అన్నారు. ఐఐటీ హైదరాబాద్‌లోని స్పాన్సర్డ్ కన్సల్టెన్సీ అండ్ రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ జి.నరహరి శాస్త్రి మాట్లాడుతూ విద్యార్థులను సరికొత్త టెక్నాలజీల వైపు ప్రోత్సహించడంతో పాటు వారికి ఆయా రంగాలలో తర్ఫీదునివ్వడమే ఈ ఒప్పందం లక్ష్యమని అన్నారు. కార్యక్రమంలో ఐఐటీ హైదరాబాద్ బయో టెక్నాలజీ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

మరిన్ని ఆయుష్ ఆసుపత్రులు ఏర్పాటు చేయాలి

- లోక్ సభలో టీడీపీ ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు

విశాలాంధ్ర-నరసరావుపేట : ఆంధ్రప్రదేశ్‌లోని కాకినాడ, విశాఖ పట్నంలో ప్రతిపాదిత 50 పడకల ఆసుపత్రులతో పాటు, ప్రజారోగ్య అవసరాలను తీర్చడానికి రాయలసీమ, పల్నాడు, ఒంగోలు వంటి వెనుకబడిన ప్రాంతాల్లో కూడా మరిన్ని ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆరోగ్య సంరక్షణ మౌలిక సౌకర్యాలను విస్తరించాల్సిన అవసరాన్ని శుక్రవారం లోక్‌సభలో టీడీపీ ఫ్లోర్ లీడర్, నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు లేవనెత్తారు. రాయలసీమ, సంధ్యాల వంటి పలు జిల్లాలు అధిక దీర్ఘకాలిక వ్యాధుల వ్యాప్తి ఉందని, కానీ పరిమిత సౌకర్యాలు ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కావున ఆయుష్ మౌలిక సదుపాయాలు అవసరమని అన్నారు. ఇంటిగ్రేటెడ్ హెల్త్‌కేర్ యాక్సెస్‌లో ప్రాంతీయ అంతరాన్ని తగ్గించడానికి పల్నాడుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో ఇటీవల విశాఖపట్నంలో మాత్రమే జరిగిన అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలకు దాదాపు మూడు లక్షల మంది ప్రజలు భారీగా తరలివచ్చారని ఆయన గుర్తుచేశారు. ఇందుకు కేంద్ర ఆయుష్ సహాయ శాఖ మంత్రి ప్రతాప్‌రావ్ గణపత్‌రావ్ జాదవ్ బదులిస్తూ.. పునర్వ్యవస్థీకరణ తరవాత ఏపీలో ఆరోగ్య మౌలిక సదుపాయాలను తిరిగి కేటాయిస్తున్నామని, అదనపు ఆయుష్ ప్రాజెక్టులను ప్రణాళిక చేస్తున్నామని తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆయుష్ వ్యవస్థలు విస్తృతంగా అందుబాటులో ఉండేలా చూసేందుకు, సేవలు అందించని ప్రాంతాలలో కొత్త సౌకర్యాల కోసం ప్రతిపాదనలు భవిష్యత్ విస్తరణ ప్రణాళికలలో పరిగణించబడతాయని హామీ ఇచ్చారు.

మహిళల భద్రతపై సర్వే నిర్వహించాలి : ఎంపీ బాలశౌరి

విశాలాంధ్ర బ్యూరో మచిలీపట్నం : పార్లమెంట్ సమావేశంలో శుక్రవారం కేంద్ర స్త్రీ, శిశు అభివృద్ధి శాఖ మంత్రి సావిత్రి ఠాకూర్‌ను ఎంపీ బాలశౌరి మహిళల భద్రత పై ఈ విషయాలను తెలియచేయాలని కోరారు. 2023-24లో పన్నెండు నగరాల్లో మహిళా భద్రతపై ఫేజ్ 1 సర్వేను మంత్రిత్వ శాఖ నిర్వహిస్తే వాటి వివరాలు, మహిళా భద్రత సర్వే కోసం ఫేజ్ 1 కింద ఎంపిక చేయబడిన నగరాల్లో ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ ఒకటి ఉందా అని, ఉంటే సర్వే ఫలితాలు ముఖ్యంగా విజయవాడ, కృష్ణాజిల్లాలకు సంబంధించిన వివరాలు, దశ 1 కింద ప్రభుత్వం మరో పన్నెండు నగరాలను చేపట్టాలని ప్రతిపాదిస్తే ఆ రాష్ట్రం నుండి గుర్తించబోయే నగరాల వివరాలు, విజయవాడకు జారీ చేయబడిన మహిళా భద్రతా స్కోర్ కార్డ్ వివరాలు తెలపాలని కోరారు. ఇందుకు కేంద్ర స్త్రీ మరియు శిశు అభివృద్ధి మంత్రి సావిత్రి ఠాకూర్ 2023-24 సంవత్సరంలో మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ మహిళా భద్రతపై ఎటువంటి సర్వే నిర్వహించ లేదని అయితే జాతీయ మహిళా కమిషన్ నిర్వహించిన మహిళా భద్రతపై సర్వే వివ రాలు ఫిబ్రవరి 7 2025న లోక్ సభలో ప్రవేశపెట్ట బడిన 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఎన్‌సిడబ్ల్యు వార్షిక నివేదిక లోని పేరా 6.3లో అందుబాటులో ఉన్నాయని రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారని ఎంపీ బాలశౌరి తెలిపారు.

తారస్థాయికి చేరిన ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ఆక్రమణలు

- అధికార పార్టీ నేతల భూకబ్జాపై నోరు మెదపని సీఎం చంద్రబాబు

- మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

విశాలాంధ్ర-విజయవాడ: నగరంలో శాతవాహన కళాశాల భూములను ఆక్రమించుకునేందుకు టీడీపీ ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర బెదిరింపులు తారస్థాయికి చేరాయని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. తన మాట వినకపోతే ఏకంగా కుటుంబాన్నే చంపేస్తానంటూ, కళాశాల ప్రిన్సిపల్ వంకాయలపాటి శ్రీనివాస్ ను ఆలపాటి బెదిరించడాన్ని విష్ణు తీవ్రంగా ఆక్షేపించారు. తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ అధికార పార్టీ నేతలు తమ కబ్జాల కోసం విద్యాసంస్థల్లో సైతం చొరబడ్డంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ నేతలు సాగిస్తున్న దౌర్జన్యాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శాతవాహన కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీనివాసరావును ఆలపాటి రాజేంద్ర బెదిరించిన విషయంపై బాధితుడు పోలీసులను కూడా ఆశ్రయించారు. అధికార పార్టీకు చెందిన ఎమ్మెల్సీ, నేతలు కబ్జా పర్వంపై ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 50 ఏళ్ల చరిత్ర కలిగిన శాతవాహన కాలేజీకి, తెనాలిలో ఉంటున్న ఆలపాటి రాజాకి సంబంధం ఏమిటి ? విజయవాడలో విద్యార్థుల భవిష్యత్తు పేరుతో మీరు ఎందుకు ఈ కళాశాల వ్యవహారాలలో చొరబడ్డారో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సమాధానం చెప్పాలి. ఇప్పటికే మరో వర్గం ఈ కాలేజీ భూములు మా ప్రాపర్టీ అని చెబుతుంది. ఇంత వివాదం జరుగుతున్న అధికారపార్టీ మౌనం ఏ రకమైన సంకేతాలిస్తుంద న్నారు. అత్యంత ఖరీదైన ప్రాంతంలో 5 ఎకరాల కాలేజీ స్థలాన్ని కబ్జా చేయడానికి వర్గాలుగా విడిపోయి శాంతి భద్రతల సమస్యను సృష్టిస్తుంటే అధికార యంత్రాంగం సైతం పట్టనట్టు వ్యవహరించడం శోచనీయం. అధికార పార్టీ నేతలే ఈ రకమైన దౌర్జన్యాలకు పాల్పడుతుంటే సామాన్య ప్రజలు ఎవరిని ఆశ్రయించాలని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వారి పార్టీ వ్యక్తులే హస్తగతం చేసుకోవడానికి ప్రయత్నించడం ఎంతవరకు సమంజసం? జిల్లా కలెక్టర్ ఎందుకు ఈ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవడం లేదు? పట్టభద్రుల నియోజకవర్గం నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన వ్యక్తి ఇలా కాలేజీ భూములను ఆక్రమించే ప్రయత్నం చేయడం ఎంతవరకు కరెక్టు? విద్యార్థులకు, ఉపాధ్యాయులకు నష్టం జరుగుతున్నా మౌనంగా చూస్తున్న ప్రభుత్వాన్ని ఇదేనా సుపరిపాలన అని ప్రశ్నిస్తున్నానని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి భంగం కలిగించే చర్య. తక్షణమే ప్రభుత్వం జోక్యం చేసుకుని శాతవాహన కాలేజీ భూములను స్వాధీనం చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. మీ పార్టీ నేతలు చేస్తున్న అనైతిక కార్యకలాపాలను విజయవాడ ప్రజలు గమనిస్తున్నారు, సరైన టైంలో మీకు బుద్ధి చెప్పడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు హెచ్చరించారు.

జనసేనలో చేరిన చందురెడ్డి

విశాలాంధ్ర - గుడివాడ : నందివాడ మండల ప్రముఖులు, కొండపల్లి చంద్రశేఖర రెడ్డి (చందు రెడ్డి) గుడివాడ జనసేన పార్టీ ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్ నాయకత్వంలో పి.ఎస్.సి చైర్మన్, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో జనసేనలో చేరారు. శుక్రవారం తెనాలిలోని మంత్రి కార్యాలయంలో చంద్రశేఖర్ రెడ్డికి నాదెండ్ల మనోహర్ పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి నదెండ్ల మాట్లాడుతూ గుడివాడ ఇన్చార్జి శ్రీకాంత్, జిల్లా కన్వీనర్ బండి రామకృష్ణ, చంద్రశేఖర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

నాయి బ్రాహ్మణులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్

-సీఎం చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపిన నాయి బ్రాహ్మణ సంఘం

విశాలాంధ్ర-విజయవాడ: ఆంధ్రప్రదేశ్‌లో హెయిర్ కటింగ్ సెలూన్ నిర్వహిస్తున్న నాయి బ్రాహ్మణులకు నెలకి 150 నుంచి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి ఆంధ్రప్రదేశ్ నాయి బ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు బ్రహ్మయ్య శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు. ఉచిత విద్యుత్ కేవలం పత్రిక ప్రకటనకే పరిమితం కాకుండా ఈ మేరకు తక్షణం అమలయ్యే విధంగా జీవో విడుదల చేయడం గొప్ప విషయం అన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలే కాకుండా చేతివృత్తులు చేసుకునే నాయి బ్రాహ్మణులు, చేనేత కార్మికులు వంటి వారికి ఉచిత విద్యుత్ సదుపాయం కల్పించడం నాయి బ్రాహ్మణులు ఎప్పటికీ మరిచిపోరన్నారు. ప్రస్తుతం కార్పొరేట్ సంస్థలతో పోటీ ఎదుర్కొంటున్న నాయి బ్రాహ్మణులకు ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయం వారు కార్పొరేట్ మార్కెట్లో నిలబడటానికి ఎంతో ఉపకరిస్తుందని బ్రహ్మయ్య తెలిపారు. నాయి బ్రాహ్మణులు నిర్వహించే క్షురకర్మ కారణంగా 50 సంవత్సరాలకి చూపు తగ్గిపోవటం వంటి ఇతర ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అందువల్ల సంప్రదాయంగా సెలూన్లు నిర్వహించే 50 సంవత్సరాలు దాటిన నాయి బ్రాహ్మణు లకు పెన్షన్ సదుపాయం కల్పించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాకెట్ లాంచ్ డ్రీమ్‌తో సిప్ అకాడమీ 22 ఏళ్ల వేడుకలు

విశాలాంధ్ర-విజయవాడ: భారతదేశపు స్వదేశీ పిల్లల నైపుణ్య అభివృద్ధి దిగ్గజం, సిప్ (ఎస్ఐపీ) అకాడమీ, ఇప్పుడే ఒక ప్రధాన మైలురాయిని దాటి ంది. 22 సంవత్సరాల కార్యకలాపాలను పూర్తి చేసుకుని దేశవ్యాప్తంగా 1250 కంటే ఎక్కువ ఫ్రాంచైజ్ కేంద్రాలకు విస్తరించింది. ఇది భారతదేశంలో అతిపెద్ద ఆఫ్టర్-స్కూల్ లెర్నింగ్ నెట్‌వర్క్‌లలో ఒకటిగా నిలిచింది. సిప్ అబాకస్, గ్లోబలార్ట్, మికిడ్స్, క్రికో ఇంగ్లీష్ వంటి ప్రధాన కార్యక్రమాలను నిర్వహిస్తున్న అకాడమీ, గ్రాండ్ చెన్నైలో జీఆర్‌టీ హోటల్స్ ద్వారా గ్రాండ్ చెన్నైలో గ్రాండ్ వేడుకతో వార్షికోత్సవాన్ని జరుపుకుంది. ఈ కార్యక్రమంలో అగ్రశ్రేణి ఫ్రాంచైజీలు, పూర్వ విద్యార్థులు, విద్యావేత్తలు మరియు భాగస్వా ములు పాల్గొన్నారు. ఇవన్నీ భారతదేశం అంతటా 14 లక్షల మంది పిల్లలను ప్రభావితం చేసిన ప్రయాణంలో భాగం. ఈ వేడుకలకు తీవ్రమైన మెరుపును జోడిస్తూ, సిప్ అకాడమీ విద్య, ఉత్సాహం, పర్యావరణ చర్యలను మిళితం చేసే మూడు పెద్ద కార్యక్రమాలను ప్రకటించింది. ఇస్రో రాకెట్ ప్రయోగంతో జాతీయ స్థాయి గణిత పోటీ నిర్వహించనున్నారు.

100 నగరాల్లో 'స్టీలేజ్ ఉత్సవం' ప్రచారం

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): విజయవాడ - గన్నేబో, ఫిజికల్ సెక్యూరిటీ సొల్యూషన్స్ రంగంలో గ్లోబల్ నాయకుడు, స్టీలాజ్ మరియు చబ్బ్ సేఫ్ వంటి విశ్వసనీయ బ్రాండ్ల ద్వారా 90 సంవత్సరాలుగా భారతీయ వినియోగదారులకు అత్యుత్తమ భద్రతా పరిష్కారాలను అందిస్తోంది. బిఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగా తయారు చేసిన బిఐఎస్ సర్టిఫైడ్ సేఫ్స్, స్ట్రాంగ్ రూమ్ డోర్లు, లాకర్ల గురించి ప్రజల్లో అవగాహన పెంపొందించడానికి, గన్నేబో సంస్థ ఆగస్టు 1 నుండి 14 వరకు 'స్టీలేజ్ ఉత్సవం' పేరుతో విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ ప్రచారం దేశవ్యాప్తంగా 100కి పైగా నగరాలలో నిర్వహించబడుతోంది. ఇది భౌతిక భద్రతా పరిష్కారాల రంగంలో ఇప్పటివరకు చేపట్టిన అత్యంత భారీ గ్రౌండ్ యాక్టివేషన్ కార్యక్రమాలలో ఒకటిగా నిలుస్తోంది.

పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను ఎస్పీ పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఈ నెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించనున్న నేపథ్యంలో పోలీస్ పరేడ్ మైదానంను గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ శుక్రవారం పరిశీలించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పోలీస్ బలగాలు నిర్వహించే పోలీస్ కవాతు ప్రదేశాన్ని, కార్యక్రమానికి హాజరయ్యేందుకు వచ్చే ప్రముఖులకు, ఔత్సాహికులకు అవసరమైన విధంగా గ్యాలరీల ఏర్పాటు ప్రదేశం, ఆయా శాఖలకు చెందిన ఎగ్జిబిషన్ స్టాల్స్ ఏర్పాటు ప్రదేశం తదితర వాటిని పరిశీలించి తగిన ఏర్పాట్లు చేయాలని పోలీస్ అధికారులను ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(ఏఆర్) ఎ.హనుమంతు, వెస్ట్ డీఎస్పీ అరవింద్, ఏఆర్ డీఎస్పీ ఏడుకొండల రెడ్డి, ఎస్బీ సీఐ అలహరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.